www.suryaa.com
# సూర్య
## కర్నూలు | నంద్యాల
సోమవారం | 10 ఫిబ్రవరి 2025 పేజీలు 8

# కర్ర సామే నన్ను ప్రోత్సహించింది

■ **మాజీ రాజ్యసభ సభ్యులు టీజీ వెంకటేష్**



కర్రసాము చేస్తున్న టీజీ వెంకటేష్

**కర్నూలు స్పోర్ట్స్,మేజర్ న్యూస్ :** 50ఏళ్ల క్రితం నాటి కర్రసాము శిక్షణతోనే నేను నేడు ధైర్యంగా ముందుకు వెళుతున్నానని మాజీ రాజ్యసభ సభ్యులు టీజీ వెంకటేష్ వ్యాఖ్యానించారు. ఆదివారం స్థానిక దామోదరం మున్సిపల్ హైస్కూల్ మైదానంలో ఏర్పాటు చేసిన జిల్లా స్థాయి సిలంబం (కర్రసాము) పోటీల ప్రారంభ కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. తాత ముత్తాతల నుంచి కర్రసాముపై మక్కువతో ఐదేళ్ల పిల్లలకే నేర్పించడంతో ఆరోగ్యంతో పాటు ధైర్య సాహసాలు అలబడేటివని గుర్తు చేశారు.

# భానుడి భగభగలు

- తగ్గిన చలి ... పగటిపూట పెరిగిన ఉష్ణోగ్రతలు
- ప్రారంభమైన ఉక్కపోత











రథసప్తమి తర్వాత పగటి పూట ఉష్ణోగ్రతలు ఒక్కసారిగా పెరిగిపోయాయి. ఫిబ్రవరి మొదటి వారంలోనే భానుడు భగభగలాడుతున్నాడు. చలి తీవ్రత పూర్తిగా తగ్గిపోయింది. తెల్లవారుజామున మంచు కురుస్తున్నా పగటి పూట ఉక్కపోత ప్రారంభమైంది. ఆదివారం పగటి పూట ఉష్ణోగ్రతలు 36.4 డిగ్రీలకు చేరాయి. ఫిబ్రవరి తొలి వారంలోనే సూర్యుడు నిప్పులు కురిపిస్తుండడంతో జనం బెంబేలె త్తుతున్నారు. మార్చి, ఏప్రిల్, మే నెలల్లో ఎండల తీవ్రత ఎంతలా ఉంటుందో ఊహించుకుని ప్రజలు ఆందోళనపడుతున్నారు. ఇప్పటికే మధ్యాహ్నం పూట రోడ్లు నిర్మానుష్యంగా మారుతున్నాయి. మరోవైపు భానుడి తీవ్రత పెరుగుతుండగా మంచినీటి ఎద్దడి తలెత్తే ప్రమాదం కూడా కనిపిస్తోంది. ఇప్పటికే కర్నూలు జిల్లాలో 190 గ్రామాల్లో మంచినీటి ఎద్దడి ఉన్నట్లు అధికారులు గుర్తించారు. కర్నూలు జిల్లా పశ్చిమ ప్రాంతం కరవుకు చిరునామాగా మారగా, ఈ ప్రాంతంలోనే ఆలూరు, ఆస్పరి, హోళగుంద, పత్తికొండ తదితర ప్రాంతాల్లో ఇప్పటికే మంచినీటి సమస్యను ప్రజలు ఎదుర్కొంటున్నారు.

మిగతా 6లో

కర్నూలు, మేజర్‌న్యూస్ :

# పదవ తరగతి పరీక్షల్లో మంచి ఉత్తీర్ణత సాధించాలి

**విద్యార్థినులతో నంద్యాల జిల్లా కలెక్టర్ రాజకుమారి**



**నంద్యాల కల్చరల్, మేజర్‌న్యూస్ :** సంక్షేమ వసతి గృహాలలో ఉంటూ పదవ తరగతి విద్యనభ్యసిస్తున్న 2,279 విద్యార్థుల విద్యార్థులకు పరీక్షలకు సంబంధించిన మెటీరియల్‌ను అంద జేస్తూ జిల్లా కలెక్టర్ రాజ కుమారి శుభాకాంక్షలు తెలిపారు. ఇందులో భాగంగానే బొమ్మల సత్రంలోని సమీకృత బాలికల వసతి గృహంలో ప్రతి విద్యార్థినికి పదవ తరగతి పరీక్షలు రాయడానికి అవసరమైన ప్యాడ్, నోట్‌బుక్, కంపాక్స్, పెన్ను, పెన్సిల్, రబ్బర్, తదితర మెటీరియల్‌ను జిల్లా యంత్రాంగం తరపున జిల్లా కలెక్టర్ విద్యార్థులకు అందజే శారు. అలాగే జిల్లాలోని అన్ని మండల కేంద్రాల లో మండల స్పెషల్ అధికారులు తమ పరిధిలో ని సంక్షేమ వసతి గృహాల్లోని విద్యార్థినీ విద్యార్థు లకు 10వ తరగతి పరీక్షలు రాసేందుకు అవస రమైన మెటీరియల్‌ను అందజేసినట్లు కలెక్టర్ తెలిపారు.

## స్వర్ణరథంపై విహరించిన
# శ్రీశైల మల్లన్న

- ఆరుద్ర నక్షత్రాన్ని పురస్కరించుకొని ఆది దంపతులకు ప్రత్యేక పూజలు
- స్వర్ణరథోత్సవం ముందు ఆకట్టుకున్న కళా బృందాల కోలాటం



**శ్రీశైలం,మేజర్ న్యూస్:** ఆరుద్రా నక్షత్రాన్ని పురస్కరించుకుని శ్రీశైల శ్రీభ్రమరాంబ మల్లికార్జున స్వామి అమ్మవార్లు స్వర్ణరథంపై విహరించారు.ఆరుద్రోత్సవంలో భాగంగా ఆదివారం వేకువజామున శ్రీస్వామివారికి మహాన్యాసపూర్వక ఏకాదశ రుద్రాభిషేకం, అన్నాభిషేకం,విశేష పూజలను శాస్త్రోక్తంగా జరిపించారు.ఈ స్వర్ణ రథోత్సవంలో ముందుగా అర్చక స్వాములు లోక కల్యాణాని కాంక్షిస్తూ సంకల్పాన్ని పఠించారు.తరువాత రథారూఢులైన శ్రీస్వామి, అమ్మవార్లకు విశేష పూజలు జరిపించి అనంతరం ఉదయం 7.30గంటలకు స్వర్ణ రథోత్సవాన్ని ప్రారంభించారు.గంగాధర మండపం నుంచి నందిమండపం వరకు తిరిగి అక్కడి నుండి నంది మండపం వరకు ఈ రథోత్సవాన్ని జరిపించడం జరిగింది.







బౌలింగ్ చేస్తున్న ఎస్పీ

## పోలీసు శాఖలో కొనసాగుతున్న
# ఐక్యమత్య క్రీడా పోటీలు

■ నంద్యాల జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా

**నంద్యాల అర్బన్, మేజర్‌న్యూస్ :** జిల్లా పోలీసు ఉద్యోగుల మధ్య ఐక్యమత్యానికి క్రీడలు ఉపయోగపడాలనే ఉద్దేశంతో క్రీడా పోటీలను నిర్వహిస్తున్నట్లు నంద్యాల జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా పేర్కొన్నారు. ఆదివారం వెంకటేశ్వరపురం వద్దనున్న ఎస్‌డిఆర్ పాఠశాల మైదానంలో ఆళ్లగడ్డ, డోన్, సబ్ డివిజన్‌లు, మినిస్ట్రియల్ సిబ్బంది, జిల్లా సాయుధ బలగాల మధ్య క్రికెట్ పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో జిల్లా ఎస్పీ పాల్గొని సిబ్బందితో పాటు బౌలింగ్, ఫీల్డింగ్ చేస్తూ క్రీడాకారుల్లో ఉత్సాహాన్ని కల్గించారు. ఎస్పీ మాట్లాడుతూ ఈ క్రీడా పోటీల్లో వాలీబాల్, క్రికెట్, కబడ్డీ, బ్యాడ్మింటన్, తదితర క్రీడలు నిర్వహిం చడం జరుగుతుందన్నారు. సిబ్బందిలో పని ఒత్తిడి మానసిక ఉల్లాసం కల్పించడంలో క్రీడలు కీలకపాత్ర పోషిస్తుందన్నారు. సాయుధ బలగాల అడిషనల్ ఎస్పీ చంద్రబాబు, ఇతర పోలీసు అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# కన్నుల పండుగగా ఓబులేసుని తిరుమంజన



**ఉయ్యాలవాడ, మేజర్‌న్యూస్ :** అహోబిల లక్ష్మీనరసింహ స్వామి పార్వేట ఉత్సవం సందర్భంగా ఉయ్యాలవాడ మండలంలోని సర్వాయిపల్లె శివారులోని కోనేరు వద్ద స్వామి వారికి ఆదివారం విశేష నవకళశ తిరుమంజనం నిర్వహించడం జరిగింది. గ్రామస్తులు సుబ్రమణ్యం శ్రేష్టి, కుటుంబ సభ్యులు స్వామి వార్లకు పట్టువస్త్రాలు సమర్పించారు. ఈ కార్యక్రమంలో అహోబిల దేవస్థానం ప్రధాన అర్చకులు వేణుగోపాలన్, మణియర్ సౌమ్య నారాయణన్‌లు పాల్గొన్నారు. నరసింహ స్వామి దీక్షాపరులు చేసిన భజనలు, గోవింద నామస్మరణలతో ఆ ప్రాంతమంతా మారుమ్రోగింది. నరసింహ స్వామి భక్తులైన దివంగత రంగారావు గోష్టి ట్రస్టు సభ్యుల ఆధ్వర్యంలో భక్తులకు అన్నప్రసాదాన్ని పంపిణీ చేశారు. ఈ అన్నదానం కార్యక్రమంలో ఆళ్లగడ్డ ఏపీ ట్రాన్స్‌కో డిఈ రవికాంత్ చౌదరి, వారి సిబ్బంది ఉప్పల ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు. ఈ వేడుకల సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా ఉయ్యాలవాడ ఎస్సై బిటి వెంకటేశ్వర్లు బందోబస్తు ఏర్పాటు చేశారు.



**అన్నదానం కార్యక్రమంలో పాల్గొన్న ఆలయ ప్రధాన అర్చకులు, ట్రాన్స్‌కో డిఈ రవికాంత్ చౌదరి**

## బీజేపీ గెలుపుతో శ్రీశైలంలో సంబరాలు



**శ్రీశైలం,మేజర్ న్యూస్:** ఢిల్లీలో బిజెపీ గెలుపుతో శ్రీశైలంలో కూటమి పార్టీల నాయకులు సం బరాలు జరుపుకున్నారు. మండల అధ్యక్షుడు చ దువుల శ్రీను ఆధ్వర్యం లో ఆలయం ముందు కొబ్బరికాయలు కొట్టి విజయోత్సవ కార్యక్రమా న్ని నిర్వహించారు. బీజేపీకి ఢిల్లీ ప్రజలు ఇచ్చిన తిరుగులేని విజయంతో అభివృద్ధి శకానికి బీజం పడిందని,ఈ విజయం ప్రధాని మోదీ నాయకత్వానికి,బీజేపీకి ప్రజలకు అందించిన సేవలకు గుర్తింపు అని చదువుల శ్రీను అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి,టిడిపి, జనసేన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కర్ర సామే నన్ను ప్రోత్సహించింది

(మొదటి పేజి తరువాయి)

నాటి సిలిండర్ ధైర్య సాహసమే నన్ను ముందుకు నడిపిస్తుందని ఆయన విశ్వాసాన్ని వ్యక్తం చేశారు. చిన్న పిల్లలు మంచి అలవాట్లతో ఆరోగ్యంగా ఉండి ఆదర్శంగా నిలవాలని ఆయన చిన్నారులను కోరారు. తల్లిదండ్రులు కష్టపడి తిని,తినకపోనీ పిల్లలను తీర్చిది దిద్దాలనే తపన మక్కువ ఉంటుందన్నారు. వారి ఆశలను అడియావలు చేయక నడుచు కోవాలని చిన్నారులకు సూచించారు. అనంతరం ఐదేళ్ల పిల్లలు ప్రాక్టీస్ వచ్చిన సందర్భంగా వారిని ప్రోత్సహిస్తూ నగదు బహుమతిని అందచేసి అలాగే తమ తల్లిదండ్రులు సిగరెట్లు మానేయాలని ఒత్తిడి తేవాలని పిల్లలకు సూచించారు. మరో ఐదు మందికి ప్రోత్సాహక బహుమతిని అందచేశారు. జిల్లా ఒలంపిక్ అసోసియేషన్ అధ్యక్షుడు రామాంజనేయులు,జిల్లా శిలంబం అసోసియేషన్ కార్యదర్శి రాఘవేంద్ర పాల్గొన్నారు.

## వీరాంజనేయస్వామి దేవాలయంలో ఓం నమఃశివాయ భజన కార్యక్రమం



**కర్నూలు టౌన్,మేజర్ న్యూస్ :** నగరంలోని శ్రీ వీరాంజనేయ స్వామి దేవాలయంలో మాఘమాసం శుక్ల పక్షమి భీష్మ ఏకాదశి సందర్భంగా శని,ఆదివారాల్లో ఓం నమఃశివాయ భజన కార్యక్రమాలు జరిగాయి. ఈ భజన కార్యక్రమంలో జిల్లాలోని వివిధ భజన సంఘాల వారు పాల్గొన్నారు. భజనలో పాల్గొన్న వారిని సత్కరించడం జరిగింది.

## మల్లన్నను దర్శించుకున్న తెలంగాణ చీఫ్ సెక్రటరీ శాంతికుమారి

**శ్రీశైలం,మేజర్ న్యూస్:** శ్రీశైల భ్రమరాంబ మల్లికార్జునస్వామి అమ్మవార్ల తెలంగాణ రాష్ట్ర చీఫ్ సెక్రటరీ ఎ.శాంతి కుమారి దర్శించుకున్నారు. దర్శనార్థమై ఆలయ రాజగోపురం వద్దకు చేరుకున్న ఆమెకు అధికారులు, అర్చక స్వాములు ఆలయ మర్యాదల తో ఆహ్వానం పలికారు. శ్రీ స్వామి అమ్మవార్ల ప్రత్యేక పూజలు అనంతరం వేద పండితులు వేద ఆశీర్వచనలు అందించగా ఈవో శ్రీనివాసరావు శేష వస్త్రం,లడ్డూ ప్రసాదాలు, చిత్రపటంతో సత్కరించారు.



## పదవ తరగతి పరీక్షల్లో మంచి ఉత్తీర్ణత సాధించాలి

(మొదటి పేజి తరువాయి)

జిల్లా ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ సంక్షేమ వసతి గృహాలలో 10వ తరగతి విద్యను అభ్యసిస్తున్న 2,279 విద్యార్థినీ, విద్యార్థులందరూ మంచి ఉత్తీర్ణత సాధించాలని ఆకాంక్షించారు. కృషి, పట్టుదల ఉంటే సాధించలేనిది ఏది లేదని ప్రతి విద్యార్థి చక్కగా పరీక్షలు రాసి మంచి ఉత్తీర్ణత పొసై నంద్యాల జిల్లాకు మంచి పేరు తీసుకుని రావాలని కలెక్టర్ ఆకాంక్షించారు.

## పెద్దపాడు గ్రామంలో రేషన్ వాహనానికి జగనన్న బొమ్మలు

ఫోటోగ్రాఫర్ చిత్రాలు



**చౌకదుకాణం**

కూటమి ప్రభుత్వం వచ్చి 9నెలలైనా పెద్దపాడు గ్రామంలో రేషన్ వాహనానికి జగనన్న,వైఎస్సార్ బొమ్మలు దర్శనమిస్తున్నాయి. రేషన్ బియ్యానికి వచ్చే ప్రజలు వైఎస్సార్,జగనన్న బొమ్మలు చూసి మనం చంద్రబాబు పాలనలో ఉన్నామా..?లేక జగన్ పాలనలో ఉన్నామా..అని మాట్లాడుకోవడం గమనార్హం. రెవెన్యూ అధికారులు నిర్లక్ష్యం కారణంగానే రేషన్ వాహనాలకు ఇలా వైఎస్సార్,జగనన్న బొమ్మలు దర్శనమిస్తున్నాయని పలువురు గుసగుసలాడుతున్నారు.




**రేషన్ వాహనానికి వైఎస్సార్,జగనన్న బొమ్మ తొలగించని వైనం**

## స్వర్ణరథంపై విహరించిన శ్రీశైల మల్లన్న

(మొదటి పేజి తరువాయి)

సంప్రదాయ కళల పరిరక్షణలో భాగంగా రథోత్సవంలో పలు కళా బృందాల కోలాటం,డోలు వాయిద్యం మొదలైన జానపద కళారూపాలు భక్తులను ఆకట్టుకున్నాయి.రథోత్సవంలో నామసంకీర్తన (భజ న),గిరిజన చెంచు నృత్యాన్ని కూడా ఏర్పాటు చేయడం జరిగింది. స్వర్ణ రథోత్సవంలో దేవస్థానం కార్యనిర్వహణాధికారి ఎం. శ్రీనివాస రావు,అసిస్టెంట్ కమీషనర్ ఈ.చంద్రశేఖరెడ్డి, ఎగ్జిక్యూటీవ్ ఇంజనీరు ఎం.నరసింహారెడ్డి, అర్చకస్వాములు, వేదపండితులు, పలు విభాగాల అధికారులు,పర్యవేక్షకులు, సిబ్బంది,శివసేవకులు పాల్గొన్నారు.



## తిమ్మాపురం గ్రామంలో కార్డెన్ సర్చ్




**మహానంది, మేజర్‌న్యూస్ :** మహానంది మండలంలోని తిమ్మాపురం, బుక్కాపురం గ్రామాల్లో మహానంది ఎస్సై రామ్మోహన్ రెడ్డి తన సిబ్బందితో కలిసి కార్డన్ సర్చ్ నిర్వహించారు. ఆదివారం జిల్లా ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు కార్డన్ సర్చ్ నిర్వహించి అనుమానితుల ఇళ్లల్లో, షాపుల్లో సోదాలు నిర్వహించామని ఎస్సై తెలిపారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ బుక్కాపురం గ్రామంలోని హెచ్‌పి పెట్రోల్ బంక్ సమీపంలోని ఓ షాపులో చాకలి రవి అనే వ్యక్తి నుంచి 18 మద్యం బాటిళ్లు, తిమ్మాపురం గ్రామంలోని అచ్చయ్య అనే వ్యక్తి వద్ద 11 మద్యం బాటిళ్లు స్వాధీనం చేసుకున్నామని అన్నారు. వీరిపై కేసులు నమోదు చేయడం జరిగిందన్నారు. నేరాల నియంత్రణకు కార్డన్ సర్చ్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. గ్రామాల్లో యువత నాటుసారా, మద్యం, తదితర వ్యసనాలకు దూరంగా ఉండాలని అన్నారు. గ్రామాల్లోకి అనుమానిత వ్యక్తులు వస్తే పోలీసులకు సమాచారం ఇవ్వాలని అన్నారు.

**రౌడీ షీటర్లకు ఎస్సై కౌన్సిలింగ్ :** చెడు అలవాట్లకు స్వస్తి చెప్పి సత్ప్రవర్తనతో జీవించాలని మహానంది ఎస్సై రామ్మోహన్ రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం మహానంది పోలీసు స్టేషన్‌లో రౌడీ షీటర్లకు కౌన్సిలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ ఎవరైనా గొడవలు గాని అల్లర్లు గాని సృష్టించడానికి ప్రయత్నిస్తే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అనవసర గొడవలకు, వివాదాలకు దూరంగా ఉంటూ సత్ప్రవర్తనతో జీవనం సాగించాలని అన్నారు.

# నులిపురుగుల నివారణే ధ్యేయం

- పిల్లల ఆలోచనలు బాగుండటానికి ఆరోగ్యమే ప్రధాన కారణం
- నులిపురుగులు పిల్లల పోషణ, పెరుగుదలపై తీవ్ర ప్రభావం



నంద్యాల డిఎంహెచ్ఓ డా.వెంకటరమణ

**నంద్యాల అర్బన్, మేజర్‌న్యూస్ :** పిల్లల ఆలోచనలు బాగుండటానికి ఆరోగ్యమే ప్రధాన కారణం. ప్రపంచ ఆరోగ్య సంస్థ నివేదిక ప్రకారం నులి పురుగులు పిల్లల పోషణ, పెరుగుదలపై తీవ్రంగా ప్రభావం చూపుతున్నాయి. ఆహార పదార్థాల్లోని పోషకాలను తగినంతగా గ్రహించే సామర్థ్యం పిల్లల్లో తగ్గుతుంది. ఈ సమస్యలను అదిగమించడానికి వైద్య, ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో చర్యలు చేపడుతున్నారు. నులి పురుగుల నివారణ దినోత్సవం సందర్భంగా సోమవారం నుంచి అల్బెండజోల్ మాత్రల పంపిణీకి చర్యలు చేపడుతున్నారు. నులి పురుగులు ప్రమాదకరమైనవి. నెలల వయస్సు చిన్నారి నుంచి వృద్ధులు వీటి వల్ల ఇబ్బందులు పడుతున్నారు. ఇవి కడుపులోకి సులువుగా చేరి హాని కల్గిస్తాయి. రోగ నిరోధక శక్తి తక్కువగా ఉండే వారిలో తీవ్ర ఇబ్బందులు కలుగజేస్తాయి. నులి పురుగుల నివారణ కోసం ఏటా రెండుసార్లు మాత్రలు ఇస్తుంటారు. అంగన్‌వాడీ, ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలలు, జూనియర్ కళాశాలల విద్యార్థులకు అల్బెండజోల్ మాత్రలు అందిస్తుంటారు. నంద్యాల జిల్లాలో 4981 ప్రభుత్వ, ప్రైవేట్, కళాశాలలు, అంగన్‌వాడీలలో 4,29,000 మంది విద్యార్థులకు నులి పురుగుల నివారణ మందులు పంపిణీ చేసేందుకు కార్యాచరణ రూపొందించారు.

**ఎలా చేరుతాయంటే :** పిల్లలు మట్టిలో ఆడుకున్నప్పుడు నులి పురుగులు చేతిలో చేరిపోతాయి. చేతులను శుభ్రం చేసుకోకపోతే ఆహారం ద్వారా కడుపులోకి చేరి అభివృద్ధి చెందుతాయి. దీంతో పిల్లలు బక్కగా అయిపోతారు. అందుకే పిల్లలు వీలైనంత ఎక్కువగా పీచు పదార్థాలు తీసుకునేలా జాగ్రత్తలు తీసుకోవాలని వైద్యులు సూచిస్తున్నారు. నులి పురుగులు శరీరంలో చేరిన తరువాత పిల్లల వయస్సు, ప్రేగులకు సోకిన పురుగు రకం, ఇన్ఫెక్షన్ ఆధారంగా చికిత్స ప్రారంభిస్తారు. పరాన్నా జీవి పురుగులను చంపేందుకు పిల్లలకు ఏడాదికి రెండుసార్లు అల్బెండజోల్ మాత్రలు ఇస్తారు. పిల్లలు ఆ మాత్రలు తీసుకున్న ద్వారా మలం ద్వారా పురుగులు బయటికి వెళ్తాయి. శరీరంలో ఇవి లేనప్పుడు విటిమిన్–ఏ, ఇతర పోషకాలు గ్రహించగలుగుతారు.

**శుభ్రత ముఖ్యం :** గడ్డి, బురద, బహిరంగ ప్రదేశాల్లో చెప్పులు లేకుండా ఆడుకోవద్దని పిల్లలకు సూచించారు. పిల్లలు కూరగాయలు, పండ్లను తినే ముందు వాటిని శుభ్రం చేయాలి. కాచి చల్లార్చిన నీటిని తాగేందుకు ప్రాధాన్యత ఇవ్వాలి. చేతులను ఎప్పటికప్పుడు శుభ్రం చేసుకోవాలి. అప్పటికప్పుడు వండిన ఆహారాన్ని పిల్లలకు ఇవ్వాలని వైద్యులు సూచిస్తున్నారు. బాధితుల్లో కడుపు నొప్పి, రక్తహీనత, విరోచనాలు, వాంతులు, వికారం, అలసట, దగ్గు, చిరాకు కలిగించే దురద, బరువు తగ్గడం, మలంలో రక్తం రావడం లాంటి తదితర లక్షణాలు కనిపిస్తాయి.

వారం రోజుల పాటు నిర్వహణ – డా.వెంకటరమణ, డిఎంహెచ్ఓ, నంద్యాల

పిల్లలు నులి పురుగుల బారినపడి అనారోగ్యం పాలవుతారు. ఈ ముంపును అదిగమించేందుకు సోమవారం నుంచి అల్బెండజోల్ మాత్రలు పంపిణీ చేస్తున్నాం. వారం రోజుల పాటు ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో, కళాశాలల్లో విస్తృతంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తాం. తల్లిదండ్రులు బాధ్యత వహించాలి.

## జాతీయ నులిపురుగుల నిర్మూలన కార్యక్రమానికీ ఏర్పాట్లు పూర్తి

**– జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ పి శాంతికళ**



మాట్లాడుతున్న డాక్టర్ పి శాంతికళ

**కర్నూలు క్రైం,మేజర్ న్యూస్ :** జిల్లావ్యాప్తంగా నేడు సోమవారం జరిగే 19వ విడత జాతీయ నులిపురుగుల నిర్మూలన కార్యక్రమానికి సంబంధించిన ఏర్పాట్లు పూర్తి చేసినట్లు జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ పి శాంతికళ ఆదివారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ సందర్బంగా ఆమె మాట్లాడుతూ ఆరోగ్యవంతమైన పిల్లల కోసం వైద్య,ఆరోగ్య,విద్య,స్త్రీశిశు, సాంఘీక సంక్షేమ,వికలాంగుల సంక్షేమ శాఖల సమన్వయంతో నేడు జిల్లావ్యాప్తంగా 6,42,391మంది పిల్లలకు జాతీయ నులిపురుగుల నిర్మూలన కార్యక్రమంలో భాగంగా అల్బెండజోల్ 400మి.గ్రా మాత్రలను 1-19సం॥ల పిల్లలు,విద్యార్థులకు మద్యాహ్నం భోజనం అనంతరం మింగించేందుకు ఏర్పాట్లు పూర్తి చేసినట్లు తెలియజేశారు.

## మార్చి 4న గుంటూరులో జరిగే ధర్నాను జయప్రదం చేయాలి




**కర్నూలు క్రైం,మేజర్ న్యూస్ :** గొర్రెల,మేకల పెంపకందార్ల సమస్యలపై మార్చి 4న గుంటూరులో రాష్ట్ర ఫెడరేషన్ కార్యాలయం ఎదుట జరిగే ధర్నాను జయప్రదం చేయాలని చేతి వృత్తిదారుల సమాఖ్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె రామాంజనేయులు పిలుపునిచ్చారు. ఆదివారం పత్తికొండలో స్థానిక చదువుల రామయ్య భవన్‌లో చేతి వృత్తిదారుల సమాఖ్య కర్నూలు జిల్లా సమితి సమావేశం జిల్లా అధ్యక్షులు సి రాజశేఖర్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్బంగా రామాంజనేయులు మాట్లాడుతూ గొర్రెలు,మేకలు,పశువులకు వేసవిలో నీరు తాగేందుకు బోర్లు వేయించి మూగ జీవాలకు నీరు అందించాలని ఈ నెల ఆఖరి వరకు చేతి వృత్తిదారుల రుణాల కోసం అప్లై చేసుకునేందుకు ఈ నెలాఖరు వరకు గడువును పొడిగించాలని డిమాండ్ చేస్తూ సమావేశం తీర్మాణించినట్లు తెలిపారు. ఈ సమావేశంలో రంగప్ప,ఆదినారాయణ,కిష్టప్ప,ఓబులేసు,కారన్న తదితరులు పాల్గొన్నారు.

## 22,23వ తేదీల్లో శిక్షణా శిబిరాలు





**కర్నూలు నగరం,మేజర్ న్యూస్ :** ఈ నెల 22,23వ తేదీల్లో జరిగే శిక్షణా శిబిరాల్లో ప్రతి గ్రామం నుండి కార్యకర్తలు పాల్గొని శిక్షణ పొందాలని విశ్వహిందూ పరిషత్ రాష్ట్ర ధర్మ ప్రసార్ కన్వినర్ ఏవి ప్రసాద్ తెలిపారు. ఆదివారం జిల్లా విశ్వహిందూ పరిషత్ కార్యాలయం రెవెన్యూ కాలనీలో కర్నూలు జిల్లా సమావేశం జరిగింది. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ విశ్వహిందూ పరిషత్‌లో ఉన్న కార్యకర్తలందరు సమాజంలో హిందూ సనాతన ధర్మం,ఆచరింపచేయడం కోసం ప్రతి కార్యకర్తకు సంస్థ యొక్క విధి విధానాలను సరైన పద్ధతిలో అర్థం చేసుకోవడానికి తగిన శిక్షణ అవసరమని అందులో భాగంగా 22,23వ తేదీల్లో శిక్షణా తరగతులు నిర్వహిస్తున్నామన్నారు. అనంతరం జిల్లా అధ్యక్షులు టిసి మద్దిలేటి మాట్లాడుతూ జిల్లాలో రాబోయే జిల్లా అభ్యాస వర్గ(శిక్షణ శిబిరం)కర్నూలు విశ్వహిందూ పరిషత్ జిల్లా సేవ ప్రకల్పం విజ్ఞాన పీఠం(అరక్షిత శిశు మందిరం) పుల్లారెడ్డి నగర్ కర్నూలు నందు జరుగుతుందని పెద్ద ఎత్తున తరలి రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో విహెచ్‌పి రాష్ట్ర సేవా కోకన్వీనర్ గురుమూర్తి,విభాగ్ బజరంగ్ కన్వీనర్ రాజేష్,జిల్లా కార్యదర్శి మాళిగి బాను ప్రకాష్,శ్రీనివాసరెడ్డి,పావని,కృష్ణపరమాత్మ,శేఖర్ గుప్త,శివ చామిరాజు, బాబురావు,ఉపాధ్యక్షులు రమణారెడ్డి,రాజేంద్ర ప్రసాద్,బాబు,రమేష్,కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఆహ్వాన పత్రికలను ఆవిష్కరించిన ఎమ్మెల్యే బుడ్డా



**మహానంది, మేజర్‌న్యూస్ :** మహానంది పుణ్యక్షేత్రంలో జరిగే మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల ఆహ్వాన పత్రికలను ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి ఆవిష్కరించారు. ఆదివారం వేల్పనూరు గ్రామంలోని ఆయన నివాసంలో ఆహ్వాన పత్రికలను ఆవిష్కరించి మొదటి ఆహ్వానాన్ని శ్రీశైలం నియోజకవర్గ శాసనసభ్యులు బుడ్డా రాజశేఖర్ రెడ్డికి ఈఓ నల్లకాల్వ శ్రీనివాస్ రెడ్డి అందజేశారు. అనంతరం వేద పండితులు రవిశంకర్ అవధాని వేద ఆశీర్వచనాలు అందించగా అధికారులు శేషవస్త్రంతో సత్కరించారు. వీరి వెంట ప్రధాన అర్చకులు అర్జున శర్మ, మండల తహశీల్దార్ రమాదేవి, ఏఈఓ మధు, పర్యవేక్షకులు శశిధర్ రెడ్డి, ముఖ్య అర్చకులు శంకరయ్య శర్మ, ఉన్నారు.

## వృద్ధాశ్రమంలో చీరల పంపిణీ

**ఆళ్లగడ్డ, మేజర్ న్యూస్ :** పట్టణ ములోని సెంటెన్స్ ఆన్ స్కూల్ దగ్గర ఉన్న ప్రశాంతి రూరల్ డెవ లప్మెంట్ సొసైటీ నందు ప్రణతి గ్లోబల్ ఎడ్యుకేషన్ టెక్నాలజీ ఫౌం డేషన్ ఆధ్వర్యంలో ఆదివారం వృ ద్ధులకు ఉచితంగా చీరలు,పండ్లు పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా ప్రగతి గ్లోబల్ ఎడ్యుకేషనల్ టెక్నాలజీ ఫౌండేషన్ అధ్యక్షులు ఎంవి బ్రహ్మానంద రెడ్డి మాట్లాడుతూ గత సంవత్సరం విజ యవా డలో వరద బాధితులకు ప్రగతి ఫౌండేషన్ ద్వారా వరద బాధితులకు సహాయం అందించడం జరిగిందని అలాగే ప్రగ తి గ్లోబల్ ఫౌండేషన్ ద్వారా ఎన్నో కార్యక్రమాలు చేపట్టడం జరిగిందని ఆయన తెలియజేశారు..ఈ కార్యక్రమంలో ప్రణతి గ్లోబల్ ఎడ్యుకేషన్ టెక్నాలజీ ఫౌండర్ అయినటు వంటి డాక్టర్ ఎంవి బ్రహ్మానంద రెడ్డి మరియు హనుమంత్ రెడ్డి, ఆళ్లగడ్డ పట్టణ మర్చంట్ అసోసియేషన్ అధ్యక్షుడు చరణ్, శ్రీనివాస్ రెడ్డి,మహమ్మద్ హుస్సేన్ పాల్గొనడం జరిగింది.



చీరలు పండ్లు వృద్ధులకు పంపిణీ చేస్తున్న దృశ్యం

## రహదారి మరమత్తులు చేపట్టి ప్రమాదాలు నివారించాలి



**కల్లూరు,మేజర్ న్యూస్ :** వీకర్ సెక్షన్ కాలనీ కూడలిలో రహదారి మరమత్తులు చేపట్టి ప్రమాదాలు నివారించాలని సిపిఎం జిల్లా నాయకులు నగేష్,నగర నాయకులు శ్యామలలు అన్నారు. ఆదివారం సిపిఎం ప్రతినిధి బృందం ధ్వంసమైన రోడ్డును పరిశీలించారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ వీకర్ సెక్షన్ కాలనీ నాలుగు రోడ్ల కూడలిలో రోడ్డు గుంతలు పడి ధ్వంసం కావడంతో ప్రమాదాలు జరుగుతున్నాయని మున్సిపల్ అధికారులు వెంటనే స్పందించి రోడ్డు మరమత్తు పనులు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అనసూయ,రహిమాన్,జమ్మన్న, గుర్రప్ప, వలి భాషా తదితరులు పాల్గొన్నారు.

## హెబ్బటంలో గడ్డివాములు దగ్ధం

**హొళగుంద,మేజర్‌న్యూస్:** హొళగుంద మండలం హెబ్బటం గ్రామంలో వరసగా వరి గడ్డి వాములు కాలిపోతున్నాయని ఆగ్రామ రైతులు వాపోతున్నారు.శనివారం ఇద్దరి రైతులకు చెందిన రెండు గడ్డి వాములు కాలిపోయాయి.ఆదివారం తాలూరు పెద్ద లక్ష్మన్నకు చెందిన మరో గడ్డి వామి కాలిపోవడంతో గ్రామంలో సందేహాలు వ్యక్తం అవుతున్నాయి.ఖరీదైన వరి గడ్డిని కొని నిల్వ ఉంచిన గడ్డి వాములు అకస్మాత్తుగా కాపోవడంతో రైతులు లబోదిబోమంటున్నారు.పశువులకు పశుగ్రాసం లేకపోవడంతో ప్రభుత్వాన్ని,ప్రభుత్వాధికారులను ఆర్థిక సహాయం కోసం మొరబెట్టుకుంటున్నారు.గడ్డి వామిలు కాలిపోవడంతో గ్రామ ప్రజలు,ఆలూరు అగ్నిమాపక దళం వచ్చి మంటలను ఆర్పారు.



సూర్య

సోమవారం | 10 ఫిబ్రవరి 2025

# సిబ్బంది కొరత జిల్లా అధికారులకు కనిపించట్లేదా?

- ఆర్.ఐ. రీ సర్వే డిటి సిబ్బంది కొరతతో కింది స్థాయి సిబ్బంది పై పెరుగుతున్న ఒత్తిడి
- బండి కార్యాలయం రెవెన్యూ కార్యాలయంలో సిబ్బంది కొరత
- సిబ్బంది నియామకంపై జిల్లా అధికారుల మౌనరాగంపై మండల ప్రజలు అసహనం.



బండి ఆత్మకూరు మండల రెవిన్యూ కార్యాలయం

**బండి ఆత్మకూరు రూరల్,మేజర్ న్యూస్ :** స్థానిక బండి ఆత్మకూరు మండల రెవెన్యూ కార్యాలయంలో కీలకంగా ఉండాల్సిన అధికారుల పోస్టులు నెలలు తరబడి ఖాళీగా ఉన్నా పక్కనే ఉన్న జిల్లా అధికారులు ఖాళీల నియామకంపై దృష్టి సారించకపోవడం పట్ల మండల ప్రజలు విమర్శలు ఎక్కుపెడుతున్నారు.కార్యాలయంలో ప్రముఖంగా ఉండాల్సిన ఆర్ఐ, రీ సర్వే డిటి పోస్టులు ఉద్యోగులు సాధారణ బదిలీ అయినా రోజు నుండి ఇప్పటివరకు ఖాళీలుగానే ఉన్నాయి. కొద్ది రోజుల క్రితం సీనియర్ అసిస్టెంట్ ను నియామించిన ఆయన అనారోగ్య కారణాలతో దీర్ఘకాలిక సెలవులలో వెళ్ళినట్లు తెలుస్తుంది.వివిధ రకాల రెవెన్యూ సేవలు రైతులకు అందాల్సిన సమస్యల పరిష్కారం,ఇప్పటికే మండలంలో పేర్కొపోయినా రీ సర్వే భూ సమస్యల పరిష్కారాలు సిబ్బంది కొరతతో ఉన్న అధికారులపై తీవ్ర ఒత్తిడి ఏర్పడుతుంది.ప్రతి భూ సమస్య దగ్గర నుండి విద్యార్థులకు అందించే కుల ఆదాయ ధ్రువీకరణ పత్రాలు కోసం ప్రస్తుతం ఆర్ఐ విచారణ లేకుండానే వీఆర్వోల విచారణతోనే జారీ చేస్తున్నారు. అలాగే మరో ముఖ్యమైన రీసర్వే డి టీ ఖాళీగా ఉండటం తో ఎల్పిఎం నెంబర్ లపై విచారణ రీ సర్వే గ్రామసభల నుండి సేకరించిన అర్జీలతో పాటు గత నెలలో నిర్వహించిన రెవెన్యు గ్రామ సభలు ద్వారా వచ్చిన అర్జీల పరిష్కారం తక్కిన సిబ్బందికి కత్తి మీద సాము లాగ మారింది.ఇది గాక ప్రభుత్వం వివిధ పథకాల పర్యవేక్షణ కోసం సచివాలయాల ద్వారా సర్వేలు చేయడం అదనం. కనీస ఖాళీ సిబ్బంది నైనా నియమిస్తే తమపై ఒత్తిడి భారం తగ్గుతుందని కింది స్థాయికి సిబ్బంది ఆశతో ఉన్నారు.జాతీయ రహదారి 167 కే సంబంధించి సమస్యలు వీటితోపాటు కోర్టు కేసులు రెవెన్యూ సిబ్బంది పై పని భారంతో నిద్ర లేకుండా చేస్తుంది.గతంలో బండి ఆత్మకూరు ఆర్ఐ గా ఆళ్లగడ్డ సీనియర్ అసిస్టెంట్ ను నియమించగా ఆమె కలెక్టర్ కార్యాలయానికి డిప్యూటేషన్ పై వెళ్లారు. అప్పటినుండి ఆర్ఐ ఖాళీ స్థానాన్ని ఇప్పటివరకు జిల్లా అధికారులు భర్తీని విస్మరించారు. అదే కర్నూల్ నుండి రీసర్వే డిటీ గా బండి ఆత్మకూరు కి నియమించిన రీ సర్వే గ్రామసభలు మల్ల ఒక ముందే ఆ అధికారి మరో మండలానికి డిప్యూటేషన్ పై వెళ్ళారు.బండి ఆత్మకూరు మండలం నుండి డిప్యూటేషన్ల పై వెళ్తున్న అధికారులు ఆ ఖాళీ స్థానాన్ని భర్తీ చేయడంలో జిల్లా అధికారుల నిర్లక్ష్యం పట్ల రైతులు, ప్రజలు ప్రశ్నిస్తున్నారు. గత 10 సంవత్సరాల నుండి జిల్లాలో ఏ మండలంలో లేనివిధంగా బండి ఆత్మకూరు మండల రెవెన్యూ కార్యాలయంలో సిబ్బంది కొరతతోనే నెట్టుకొస్తుండడం గతంలో జరిగిన రీ సర్వే వల్ల భూ సమస్యలు అధికమవడంతో సిబ్బంది కొరతపై జిల్లా కలెక్టర్ మౌనం వీడాలని ప్రజాసంఘాల నాయకులు విద్యార్థులు మండల ప్రజలు కోరుతున్నారు.

## వైసీపీకీ భారీ షాక్..!

### :- 37వ వార్డు కార్పొరేటర్ గౌరు దంపతుల సమక్షంలో టిడిపిలో చేరిక


పార్టీలో చేరిన షేక్ అయేషా సిద్ధిఖాకు కండువాలు కప్పుతున్న గౌరు దంపతులు

**కల్లూరు,మేజర్ న్యూస్ :** కల్లూరులోని 37వ వార్డు కార్పొరేటర్ షేక్ అయేషా సిద్ధిఖా వైసిపి పార్టీని వీడి పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరితరెడ్డి,ఉమ్మడి జిల్లాల టిడిపి సీనియర్ నాయకులు నందికోట్కూరు నియోజకవర్గ టిడిపి ఇంచార్జ్ గౌరు వెంకటరెడ్డిల సమక్షంలో మాధవి నగర్‌లో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో టిడిపి తీర్థం పుచ్చుకున్నారు. కార్పొరేటర్ షేక్ అయేషా సిద్ధిఖాకి గౌరు దంపతులు తెదేపా కండువా కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. ఇదిలా వుండగా కార్పొరేటర్ షేక్ అయేషా సిద్ధిఖా టిడిపిలో చేరడంతో వైసిపికి భారీ షాక్ తగిలిందని పలువురు చర్చించుకుంటున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్‌యార్డు చైర్మన్,కల్లూరు అర్బన్ కన్వీనర్ పెరుగు పురుషోత్తంరెడ్డి,నంద్యాల పార్లమెంట్ మహిళా అధ్యక్షురాలు పార్వతమ్మ,కార్పొరేటర్ పరమేష్,తెలుగు యువత రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రభాకర్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా ముగిసిన శ్రీ సిద్దేశ్వరస్వామి

# జాతర మహోత్సవాలు





**హొళగుంద,మేజర్‌న్యూస్:** హొళగుంద గ్రామంలో కొండ గుహలో కొలువైన శ్రీ సిద్దేశ్వరస్వామి జాతర మహోత్సవాలు ఆదివారం వసంతోత్సవాలతో అత్యంత వైభవంగా ముగిశాయి.ఈ నెల 2వ తేది కంకణదారణతో అంకురార్పణ అయిన ఉత్సవాలు వసంతోత్సవాలతో ఉత్సవాలు ముగిశాయి.చివరి రోజున స్వామి వారికి విశేషంగా పూజలు ఆకుల అలంకరణ చేశారు.సాయంత్రం పల్లకోత్సవం, వసంతోత్సవ కార్యక్రమాలను నిర్వహించారు.ఉత్సవం భాంగంగా ప్రధాన ఘట్టం లంకాదహాన కార్యక్రమం కమనీయంగా జరిగింది.ఉత్సవంలో కుడుక కట్టిద తాళి కన్నడ సామాజిక నాటక ప్రదర్శన ప్రజల్ని ఎంతోగాను ఆకట్టుకుంది.కొన్ని హాస్య సన్నివేశాలు అలరించాయి.ప్రతి ఒక్క పాత్రదారులు తమ నైపుణ్యాన్ని ప్రదర్శించారు.పాత్రదారులను పలువురు వక్తులు ప్రశంసించారు.ఉత్సవంలోని తేరు బజారులో రంగుల రాట్నం,వివిధ షాపులు వేయడంతో ప్రజలు కొనుగోలు చేయడంలో బిజీగా మారారు.దింతో జాతర సందడి నెలకొంది.ఉత్సవాలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండ ఎస్ఐ బాలనరసింహులు గట్టి పోలీసు బంధోబస్తును ఏర్పాటు చేశారు.

## ఆత్మీయ సమ్మేళనం

### ఒక మధురానుభూతి


గురువులను సన్మానిస్తున్న పూర్వపు విద్యార్థులు

**మిడుతూరు మేజర్ న్యూస్ :** మిడుతూరుమండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో1998-1999 బ్యాచ్‌కు చెందిన పూర్వ విద్యార్థినీ, విద్యార్థులు మిడుతూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పూర్వపు విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్నారు. ఆత్మీయ పలకరింపులు, ఆలింగనాల నడుమ నాటి మధుర స్మృతులను నెమరేసుకున్నారు. విద్యార్థులందరినీ ఒక చోటు చేర్చడానికి సోషల్ మీడియా ద్వారా మరియు వాట్సప్ గ్రూపులలో అందరిని ఒకచోట చేర్చి అందరి మన్ననలు పొందారు. విద్యార్థులందరూ వీరికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.సరిగ్గా 26ఏళ్ల తరువాత వారంతా ఒక చోట చేరి నాటి జ్ఞాపకాలను నెమరువేసుకుంటూ ఎంజాయ్ చేశారు. విద్యార్థి దశలో చిలిపి చేష్టలు మరువలేనివని, విద్యా బుద్ధులు నేర్పిన గురువులు టీచర్ నరసింహులు వెంకటసుబ్బయ్య లతీఫ్ దస్తగిరి, పి ఈ టీ గ్రేసమ్మ రవీంద్రనాథ్ రెడ్డి ఉమా మహేశ్వర్ రెడ్డి ఆనాటి జ్ఞాపకాలను గుర్తు చేశారు. నాటి ఉపాధ్యాయులను శాలువతో ఘనంగా సత్కరించి వారి ఆశీస్సులు స్వీకరించారు. అందరరూ పూర్వ విద్యార్థులందరూ ఒకేచోట చేరవడంతో సందడి నెలకొని ముఖాల్లో వెలుగులు నిండాయి. ఇక నుంచి టచ్‌లో ఉండాలంటూ ఫోన్ నంబర్లు తీసుకోవడంతో పాటు మధుర జ్ఞాపకాలను తమ సెల్‌ఫోన్లలో బంధించుకున్నారు. ఈ విద్యార్థుల్లో మంచిగా సెటిల్ అయ్యారని విద్యార్థులను గురువులు ప్రత్యేకంగాఅభినందించారు .అనంతరం విద్యార్థులు మాట్లాడుతూ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు తమ వంతు సహాయంగా ఆర్థిక సాయంగా నగదు 9500 , బీరువాను అందజేశారు. ఈ కార్యక్రమంలో పూర్వపు విద్యార్థులు దే రెడ్డి వెంకటేశ్వర రెడ్డి, డాక్టర్ రవికుమార్ మల్లేశ్వర్ రెడ్డి బన్నూరు రమణ హనుమన్న ఇక్బాల్ బాషా , ఆర్.హరి శివబాలరాజు ,ప్రభాకర్ వెంకటరమణ, కమలాకర్ (కొండల్ )కవిత,తువ్వ పుష్ప యం అరుణ ,సరస్వతి నసిమాబి, నాగలక్ష్మి తదితర పూర్వపు విద్యార్థులు విద్యార్థినిలు ఆత్మీయ సమ్మేళనంలోపాల్గొన్నారు.

## అక్రమ మట్టి తవ్వకాలపై ఆరోపణలు అవాస్తవం

**ఆళ్లగడ్డ ,మేజర్ న్యూస్ :** రుద్రవరం మండలం కోటకొండ గ్రామంలో అక్రమ మట్టి తవ్వకాలు జరుగుతున్నాయన్న ఆరోపణలు అవాస్తవాలని రుద్రవరం మండల కన్వీనర్ రంగయ్య మరియు టిడిపి నాయకులు అన్నారు. వారు ఆళ్లగ డ్డ పట్టణంలోని ఎమ్మెల్యే భూమా అఖిలప్రియకార్యాలయంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ కోటకొండ కొలను చెరువులో అక్రమంగా మట్టి తోలుతున్నారన్న కథనాలు అవాస్తవాలన్నారు. గామస్తులు అందరు కలెక్టర్ ని కలిసి కొలను చెరువు పుడిపోయింది మన్ను తోవ్వేసి మమ్మల్ని కాపాడాలంటూ అర్జీ ఇవ్వడం జరిగింద న్నారు .సౌత్ జోన్ రైల్వే కాంట్రాక్టర్లు రైల్వే ట్రాక్ సంబంధించి మన్ను కావాలని ఎమ్మార్వోమరియు విఆర్ఓ కి అర్జీ ఇచ్చి రాయల్టీ కట్టి మరి ఈ మన్నును రైల్వే ట్రాక్ కు తీసుకొని పోవడం జరుగుతుందన్నారు. దీనికి సంబంధించిన ప్రతి ఒక్క ఆధారా లు మా దగ్గర ఉన్నాయన్నారు. వాస్తవాలు తెలుసుకొని కథనాలు రాయాలన్నారు.
ఈ కార్యక్రమంలో రుద్రవరం మండల కన్వీనర్ లింగం రంగనాయకులు, మాజీ ఎంపీపీ పోలా గురుమూర్తి, పేరూరు రామనాథరెడ్డి, తుపల్లె యువరాజు, నంద్యాల జిల్లా ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి కొమ్ములపాటి రాజారావు తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న టిడిపి నాయకులు

## ఆర్.అండ్.బి గెస్ట్‌హౌస్‌ను ప్రారంభించిన మంత్రి బి.సి



ఆర్.అండ్.బి గెస్ట్‌హౌస్ ప్రారంభోత్సవ దృశ్యం

**బనగానపల్లెమేజర్,న్యూస్ః** రాష్ట్ర రోడ్లు భవనాల శాఖా మంత్రి బి.సి జనార్ధన్ రెడ్డి నెల్లూరు జిల్లా ఆత్మకూరులో ఆర్.అండ్.బి శాఖ ఆధ్వర్యంలో నిర్మించిన నూతన అతిధి గృహాన్ని సహచర మంత్రులతో కలిసి ప్రారంభించడం జరిగింది. ఆత్మకూరులో 1.70కోట్లు జెడ్‌పి నిధులతో నిర్మించతలపెట్టిన నూతన పంచాయితీరాజ్, అతిధి గృహం శంకుస్థాపన కార్యక్రమంలో బి.సి పాల్గొన్నారు. అలాగే ఆత్మకూరు పాలిటెక్నిక్ కళాశాలలో సరస్వతీదేవి విగ్రహావిష్కరణ నూతన బి.సి గురుకుల పాఠశాల ప్రారంభోత్సవంలో వారు పాల్గొనడం జరిగింది.

## వయోజన విద్య వర్క్‌షాప్‌లో పాల్గొన్న మండల సమీక్ష లీడర్లు



వర్క్‌షాపులో పాల్గొన్న మండల సమాఖ్య లీడర్లు

**బనగానపల్లెమేజర్,న్యూస్ః** విజయవాడలో జరిగిన వయోజన విద్యకు సంబంధించిన ఒక్కరోజు వర్క్‌షాపులో ఉమ్మడి కర్నూలు, నంద్యాల జిల్లాల నుండి వయోజన విద్యాశాఖ అధికారులతోపాటు బనగానపల్లె మండలానికి చెందిన మండల సమీక్ష లీడర్లు శ్రీమతి ఫకూర్‌బి, శ్రీమతి పుష్పావతి, వర్క్‌షాపులో పాల్గొన్నట్లు ఎపీఎం అడ్డాకుల శ్రీనివాసులు తెలిపారు.

## ఆల్‌మేవా డైరీ ఆవిష్కరణ




ఆల్‌మేవా డైరీని ఆవిష్కరిస్తున్న మంత్రి ఫరూక్

**నంద్యాల కల్చరల్, మేజర్‌న్యూస్** :న్యాయ మైనారిటీ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ తన కార్యాలయంలో ఆల్ మేవా 2025 డైరీని ఆవిష్కరించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ఆల్‌మేవా ఏపీ సంస్థ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో క్రియాశీలకంగా ఉండి మైనారిటీల సంక్షేమం కోసం పాటుపడుతున్నదని ఆల్‌మేవా సేవను కొనియాడారు. రాష్ట్ర అధ్యక్షులు సయ్యద్ ఇమ్రాన్‌పాషా, రాష్ట్ర గౌరవాధ్యక్షులు అబులైస్, రాష్ట్ర గౌరవ సలహాదారు అబ్దుల్ సమద్, రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ బాడీ మెంబర్లు సైఫుల్లా, ఉద్యోగులు పాల్గొన్నారు. రంజాన్ నెలలో ఒక గంట ముందు తమ కార్యాలయం నుంచి వెళ్లేలా పర్మిషన్ ఇవ్వాలని మంత్రికి వినతిపత్రం అందజేశారు. ఈకార్యక్రమంలో ఉర్దూ డిఐ అస్మద్దీన్, టీడీపీ నాయకులు తులసిరెడ్డి, మనియార్ కలీల్, ఆడిటర్ బాషా, రహ్మద్ తదితరులు పాల్గొన్నారు.

# రక్షకభటులకు నివాస భాగ్యమేది ?

- శిథిలావస్థలో పోలీస్ క్వార్టర్స్
- పందులు, వీధి కుక్కలకు నివాసంగా మారిన క్వార్టర్స్
- అసౌకర్యాల కారణంతో అద్దె ఇళ్ళలో పోలీసు సిబ్బంది
- మురికికూపంగా మారిపోతున్న ఎకర స్థలంలోని పోలీసు క్వార్టర్స్




పోలీసుక్వార్టర్స్ వద్ద పందుల సమూహం



పోలీసు క్వార్టర్స్‌లో సేదతీరుతున్న ఆవులు

**వెల్దుర్తిరూరల్, మేజర్‌న్యూస్ః** ప్రజల ప్రాణాలకు, వారి శాంతిభద్రతలకు ఏ విఘాతం కలిగించకుండా, వారు ప్రశాంతమైన వాతావరణంలో జీవించాలనే ఉద్దేశ్యంతో, ప్రజలకు ఏ కష్టం వచ్చినా ప్రతి ఒక్కరికి గుర్తొచ్చేది, అల్లర్లు, ఘర్షణలు, గొడవలు ప్రతి చిన్న సమస్య తలెత్తినా పరిగెత్తి మా సమస్యలను పరిష్కరించాలని కోరేది ఒక్క పోలీసుస్టేషన్ మాత్రమే. చట్టాలను కాపాడటంలో, చట్టాలను ఉల్లంఘించిన వారి తాటతీయడంలో, అసాంఘీక కార్యకలాపాలకు పాల్పడే వారి తాటతీయడంలో, అసాంఘీక శక్తుల ఆటకట్టించడంలో కూడా పోలీసుశాఖ ఎంతో కీలకమైనది. అయితే నేడు ఆ పోలీసులకు ఉండేందుకు కాస్తా నీడలేకపోవడం, ఉన్న పోలీసుక్వార్టర్స్ సైతం శిథిలావస్థకు చేరుకోవడం, ఆనాడు పోలీసుశాఖ కోసం ప్రత్యేకంగా కేటాయించిన స్థలాలలో నిర్మించిన భవనాలు అప్పుడా ఇప్పుడా అంటూ కూలిపోవడానికి సిద్ధంగా ఉండటంతో పోలీసు సిబ్బంది పోలీసు క్వార్టర్స్ నందు నివసించడానికి భయాందోళనకు గురౌతున్నారు. అలాంటి పరిస్థితే కర్నూలు జిల్లా, పత్తికొండ నియోజకవర్గం, వెల్దుర్తి మండల కేంద్రంలోని పోలీసు క్వార్టర్స్ కూడా శిథిలమౌతున్నాయి. శిథిలావస్థకు చేరుకున్న పోలీసు క్వార్టర్స్‌లో సిఐ, ఎస్సై స్థాయి నుండి పోలీసు సిబ్బంది వరకు అందరికీ సౌకర్యాలు ఉండేలా ఏర్పాట్లు చేయడం గతంలో పోలీసు క్వార్టర్స్‌ను నిర్మించారు. అయితే అవి కాలానుగుణంగా వాటి పర్యవేక్షణ లేకపోవడంతో అవి పందులు, పశువులు, వీధికుక్కలకు నివాసాలుగా మారిపోతున్నారు. వెల్దుర్తి పోలీసుక్వార్టర్స్‌లలో సైతం సిసి రోడ్లు, డ్రైనేజి వ్యవస్థ లేక అసౌకర్యాల నడుమ అప్పుడా...ఇప్పుడా కూలిపోవడానికి సిద్ధంగా మారాయి. అరకొరగా ఉన్న సౌకర్యాల నడుమ కొందరు పోలీసు సిబ్బంది నివాసం ఉంటున్నప్పటికీ రాత్రి సమయంలో మాత్రం భయంగా ఉండాల్సిన దుస్థితి నెలకొంది. వీధిలైట్లు సైతం లేకపోవడంతో విషపురుగులు తిరుగుతూ ఎప్పుడు ఏ ప్రమాదం చోటుచేసుకుంటుందోనన్న భయాందోళనలో బయట ఇంటి అద్దెలు చెల్లించుకోలేని పోలీసు సిబ్బంది క్వార్టర్స్‌లలో బిక్కుబిక్కుమంటూ జీవిస్తున్న పరిస్థితి నెలకొంది. వెల్దుర్తి పోలీసుక్వార్టర్స్‌కు పక్కనే ఉన్న ప్రాథమిక పాఠశాల ఉండటంతో మధ్యాహ్నం భోజనం సమయంలో విద్యార్థులు వారు తిన్న ప్లేట్లను శుభ్రం చేసుకోవడానికి, మిగిలిన అన్నాన్ని సైతం పోలీసుక్వార్టర్స్ ప్రహరిని అనుకొని పారవేయడంతో అక్కడకు పందులు చేరుకొని ఆ ప్రాంతమంతా అపరిశుభ్రంగా చేయడం జరుగుతుంది. దీంతో వెల్దుర్తి పోలీసుక్వార్టర్స్ కాస్తా పందులకు, పశువులకు, వీధి కుక్కలకు నివాసంగా మారడం ధౌర్భాగ్యమనే చెప్పాలి. దాదాపు వెల్దుర్తి పోలీసు క్వార్టర్స్ ఒక ఎకర విస్తీర్ణంలో ఉంది. నేటికి వాటికి సంబందించిన సరిహద్దులు సైతం అరకొరగా ఉండటంతో కొందరు అక్రమార్కులు కబ్జా చేసేందుకు సైతం ఎంతో ఆస్కారం ఉందనే చెప్పాలి. గత వారంరోజుల క్రితం జిల్లా ఎస్‌పి వెల్దుర్తి పోలీసుస్టేషన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేసిన సమయంలో పోలీసు క్వార్టర్స్‌ను సైతం ఒక్కసారి అటువైపుగా వెళ్లి పరిశీలించినట్లైతే పోలీసు క్వార్టర్స్ ఎంతటి అధ్వాన స్థితిలో ఉండేవో ఆయన చూసేవారని స్థానిక ప్రజలు చర్చించుకుంటున్నారు. కూలిపోవడానికి సిద్ధంగా ఉన్న పోలీసుక్వార్టర్స్‌ను ఇప్పటికైనా పడగొట్టి వాటి స్థానంలో నూతన భవనాలను నిర్మించి పోలీసులకు శుభ్రమైన వాతావరణంలో అవాసాలను కల్పించాలనీ పట్టణ, మండల ప్రజలు కోరుతున్నారు.

# కేంద్ర పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి


- గ్రామీణ స్థాయి నుంచి పార్టీ బలోపేతానికి పాటుపడాలి
- నామినేటే డ్ పదవుల్లో సముచిత స్థానం
- రాబోయే ఎన్నిక నాటికి పార్టీ బలపడాలి
- బీజేపీ జిల్లా అధ్యక్షులు అభిరుచి మధు




సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా అధ్యక్షులు అభిరుచి మధు

**డోన్, మేజర్‌న్యూస్:** పేద, బడుగు, బలహీన వర్గాల ప్రజల కోసం కేంద్ర ప్రభుత్వం అనేక పథకాలను అమలు చేస్తుందని బీజేపీ జిల్లా అధ్యక్షులు అభిరుచి మధు అన్నారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. ఆదివారం నంద్యాల జిల్లా డోన్ నియోజకవర్గ ముఖ్య కార్యకర్తల సమావేశానికి ఆయన ముఖ్య అతిధి హాజరయ్యారు. అంతకు ముందు అభిరుచి మధుకు ఘన స్వాగతం పలికారు. బైక్ ర్యాలీతో పాటు దారి పొడవును పూల వర్షం కురిపించారు. నియోజకవర్గ కన్వీనర్ సందు వెంకటరమణ అధ్యక్ష తన జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ జిల్లాలో నియోజకవర్గాల వారిగా మండల కమిటీ వేయనున్నట్లు వెల్లడించారు. నామినేటెడ్ పదవుల్లో కష్టపడి పని చేసిన వారికి తగిన గుర్తింపు ఉంటుందన్నారు. ప్రతి నియోజకవర్గంలో గ్రామీణ స్థాయి నుంచి పార్టీ బలోపేతానికి పాటుపడాలని పిలుపునిచ్చారు. కేంద్ర ప్రభుత్వం గ్రామాల్లో ప్రధాన మంత్రి ఆవాస్ యోజన పథకం కింద ఇల్లు ఇస్తుందన్నారు. ప్రధాన మంత్రి గ్రామీణ సడక్ యోజన పథకం కింద గ్రామీణ రోడ్లు వేస్తుందన్నారు రాబోయే ఎన్నికల నాటికి బీజేపీ ప్రతి నియోజకవర్గంలో బలపడేలా ప్రతి ఒక్క కార్యకర్త కష్టపడాలన్నారు. ఈ సమావేశంలో డోన్ పట్టణ అధ్యక్షులు బద్రి సుధాకర్, రూరల్ అధ్యక్షులు రవికుమార్, బేతంచెర్ల రూరల్ అధ్యక్షులు ఆంజనేయులు, సీనియర్ నాయకులు బొగ్గరపు నటరాజ్, నాగ మోహన్, పలుకూరు మధుసూధన్‌రెడ్డి, ఒంటెద్దు కిరణ్, తదితరులు పాల్గొన్నారు.

## ప్రారంభమైన ఘంటసాల పాటల పండుగ



గాయనీ,గాయకులను సత్కరించిన డాక్టర్లు,ఘంటసాల గాన సభ అధ్యక్షులు

**కర్నూలు కల్చరల్,మేజర్ న్యూస్ ః**ఘంటసాల పాటలు ప్రపంచంలో తెలుగు వారు ఎక్కడున్నా వారి గుండెల్లో నిక్షిప్తమై ఉంటాయని పలువురు వక్తలు పేర్కొన్నారు. ఆదివారం రాత్రి టీజీవి కళాక్షేత్రంలో ఘంటసాల చిత్రపటానికి పుష్పమాలను సమర్పించి జ్యోతి ప్రజ్వళనాన్ని పత్తి ఓబులయ్య, బిఎస్ రావు లు చేశారు. ఈ సందర్భంగా కళాక్షేత్రం అధ్యక్షులు పత్తి ఓబులయ్య మాట్లాడుతూ తెలుగు వారు ఉన్నంతకాలం ఆయన గానం చేసిన భగవద్గీత జీవించి ఉంటుందన్నారు. అనంతరం కర్నూలు నగరానికి చెందిన గాయకులు హబీబ్ శ్రీనివాసులు,సుధారాణి,చంద్రకంటి మద్దయ్యలు ఘంటసాల,సుశీల పాడిన అలనాటి గీతాలను ఆలపించారు. అనంతరం గాయనీ గాయకులను డాక్టర్ ఉమానాథ్,డాక్టర్ నగేష్‌లు ఘంటసాల గాన సభ అధ్యక్షులు వాసు,మాజీ గ్రంథాలయ సంస్థ అధ్యక్షులు కెజీ గంగాధర్‌రెడ్డి,సత్య ప్రసాద్ తదితరులు సత్కరించారు. ఈ కార్యక్రమానికి వ్యాఖ్యాతగా యాగంటి ఈశ్వరప్ప వ్యవహరించగా జీవి శ్రీనివాస్‌రెడ్డి,కె బాల వెంకటేశ్వర్లు మియా కన్వీనర్లుగా వ్యవహరించారు.

## కర్నూలు డిస్ట్రిక్ట్ ఫుట్‌బాల్ లీగ్ విజేత బికాం జట్టు



విజేతకు బహుమతిని అందచేస్తున్న డిఎస్పీ తదితరులు

**కర్నూలు స్పోర్ట్స్,మేజర్ న్యూస్ :** నగరంలోని ఔట్‌డోర్ స్టేడియంలో నిర్వహించిన కర్నూలు డిస్ట్రిక్ట్ ఫుట్‌బాల్ లీగ్ పోటీలు గత మూడు రోజులుగా జరిగాయి. ఈ పోటీల్లో ఆరు జట్లు పాల్గొన్నాయి. ఈ పోటీల లో బి.కామ్ జట్టు అత్యధిక పాయింట్లు సాధించి విజేతగా నిలిచింది. విజేతగా నిలిచిన జట్టుకు కర్నూలు నగరం డిఎస్పీ బాబు ప్రసాద్ చేతుల మీదుగా బహుమతులను అందచేశారు. ఈ కార్యక్రమానికి జిల్లా ప్రెసిడెంట్ ముప్పా రాజశేఖర్ విచ్చేసి క్రీడాకారులను అభినందించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రెసిడెంట్ విజయ కుమార్,జిల్లా సెక్రటరీ వై శ్రీనివాసులు,నంద్యాల డిఎస్‌డిఓ ఎంఎన్‌వి రాజు,పిడి పాల్ విజయకుమార్,సీనియర్ క్రీడాకారుడు జగదీష్,మహేష్,మల్లీ,ఫుట్‌బాల్ కోచ్ బ్రహ్మకుమార్ పాల్గొన్నారు.

## ఉచిత వైద్య శిబిరం



**నంద్యాల అర్బన్, మేజర్‌న్యూస్ :** నంద్యాల ఇమాముల సంఘం అధ్యక్షులు అంజద్ బాషా ఆధ్వర్యంలో ఆదివారం ఇండస్ ఆసుప త్రి ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఇమాము లకు ఈసిజి, షుగర్, బిపి, టూడిఎకో, తదితర వైద్య పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ వైద్య శిబిరాన్ని టీడీపీ రాష్ట్ర యువ నాయకులు ఎన్ఎండి ఫయాజ్ ముఖ్య అతిధిగా హాజరై ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటి జిల్లా అధ్యక్షులు దస్తగిరి, ఇండస్ ఆసుపత్రి వైద్యులు జహింగిర్ బాషాలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఫయాజ్ మాట్లాడుతూ ఇమాములు ముస్లీం కమ్యునిటికి మార్గదర్శకులు లాంటి వారని అన్నారు. వారికి ఉచితంగా వైద్య శిబిరం నిర్వహించి పలు వ్యాధుల పట్ల అవగాహన కల్పించడం జరిగిందన్నారు. సుమారు 200 మంది ఇమాములకు వైద్య సేవలు అందించడం సంతోషంగా ఉందన్నారు.

## భానుడి భగభగలు

**(మొదటిపేజీ తరువాయి)**

ఆదోని నగరంలోనే వారానికి ఒక రోజు మంచినీటి సరఫరా జరుగుతోంది. కొన్ని గ్రామాల్లో మంచినీటి కోసం జనం క్యూ కడుతున్న దృశ్యాలు కనిపిస్తున్నాయి. మరికొన్ని ప్రాంతాల్లో నీటి కోసం యుద్ధాలు జరుగుతున్నాయి. 6.5 లక్షల జనాభా ఉన్న కర్నూలు నగరపాలక సంస్థకు మంచినీటిని అందించే సుంకేసుల రిజర్వాయర్‌లో ప్రస్తుతం 1.02 టిఎంసిల నీరుంది. మండువేసవిలో సుంకేసుల ఎండితే కర్నూలుకు తాగునీటిని అందించే గాజులదిన్నె ప్రాజెక్టులో తగినన్ని నిల్వలు లేకపోవడం ఆందోళన కలిగించే పరిణామమే. నంద్యాల జిల్లాలోని రిజర్వాయర్లలో ప్రస్తుతం చెప్పుకోతగ్గ పరిణామంలో నీటి నిల్వలు ఉండడం కొంత ఊరట నిస్తోంది. గడచిన రెండు సంవత్సరాలతో పోలిస్తే ఈ ఏడు శ్రీశైలంలో నీటి నిల్వలు ఆశాజనకంగా ఉన్నాయి. ఫిబ్రవరి9వ తేదీ నాటికి 2023లో శ్రీశైలం డ్యాంలో 836.30 అడుగుల మేర 57.68 టిఎంసిల నీటి నిల్వలుండగా, 2024లో ఇదే సమయానికి 820 అడుగుల మేర 40.87 టిఎంసిల నీరు నిల్వ ఉంది. 2025లో శ్రీశైలం డ్యాంలో 852 అడుగుల మేర 84.6615 టిఎంసిల నీరుంది. కర్నూలు-కడప కాలువకు నీటి మళ్లింపు ఆపేసారు. అయితే పోతిరెడ్డిపాడు హెడ్‌రె గ్యులేటర్ నుండి 2వేల క్యూసెక్‌లు, హెచ్‌ఎన్‌ఎస్‌ఎస్‌కు 1550 క్యూసెక్‌లు మళ్లిస్తున్నారు. మహాత్మాగాంధీ లిఫ్ట్ ఇరిగేషన్ పథకం ద్వారా తెలంగాణా 2,400 క్యూసెక్‌ల నీటిని తరలిస్తోంది. తెలంగాణా ప్రభుత్వం విద్యుత్ ఉత్పత్తి తర్వాత 875 క్యూసెక్‌ల నీటిని తెలంగాణాకు తరలిస్తోంది. రెండు తెలుగు ప్రభుత్వాలు సంయమనం పాటిస్తుండడంతో శ్రీశైలం డ్యాంలో నీటి నిల్వలు నిరుడితో పోలిస్తే ఎక్కువగా కనిపిస్తున్నాయి. గతంలో తెలంగాణా ప్రభుత్వం ఇష్టారీతిన శ్రీశైలం డ్యాం నుండి విద్యుత్ ఉత్పత్తి ద్వారా దిగువకు నీటిని తరలించుకుపోవడంతో ఆంధ్రప్రదేశ్‌కు అందులో రాయలసీమకు తాగునీటి ఇక్కట్లు తప్పలేదు. శ్రీశైలంలో చెప్పుకోతగ్గ జలాలు ఉండగా, 16.95 టిఎంసిల నీటి నిల్వ సామర్థ్యం ఉన్న వెలుగోడు బ్యాలెన్సింగ్ రిజర్వాయర్‌లో 8.302 టిఎంసిల నీరు నిల్వ ఉంది. అలాగే గోరుకల్లు రిజర్వాయర్‌లో 12.5 టిఎంసిల నీటిని నిల్వ చేసే సామర్థ్యం ఉండగా, 10.71 టిఎంసిల నీరు నిల్వ ఉంది. 4.148 టిఎంసిల నీటి నిల్వ సామర్థ్యం ఉన్న అవుకు రిజర్వాయర్‌లో 2.547 టిఎంసిల నీరు నిల్వలున్నాయి. ఇక, హెచ్‌ఎన్‌ఎస్‌ఎస్ పరిధిలోని పందికోన, పులికనుమ రిజర్వాయర్లలో నీటి నిల్వ సామర్థ్యంతో పోలిస్తే నీటి నిల్వలు తక్కువగా కనిపిస్తున్నాయి. భవిష్యత్తు వేసవి అవసరాలను దృష్టిలో ఉంచుకుని నీటి నిల్వలను సక్రమంగా వినియోగించుకోగలిగితే ఈ వేసవిలో నంద్యాల జిల్లాకు తాగునీటి గండం తలెత్తకపోవచ్చు. కర్నూలు జిల్లా పశ్చిమ ప్రాంతం మాత్రం ఇప్పటికే తాగునీటి ఎద్దడితో కటకటలాడుతోంది. ఈ పరిస్థితులను నివారించేందుకు తగిన చర్యలు తీసుకోవలసిన బాధ్యత అటు ప్రభుత్వంపైనే కాక ఇటు జిల్లా అధికార యంత్రాంగంపై ఉంటుందనడంలో ఎలాంటి సందేహం లేదు.

## పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్న మంత్రి బి.సి

**బనగానపల్లెమేజర్,న్యూస్ :** నెల్లూరు జిల్లా ఆత్మకూరులో పలు అభివృద్ధి కార్యక్రమాల్లో రాష్ట్ర రోడ్లు భవనాల శాఖా మంత్రి బి.సి జనార్ధన్ రెడ్డి పాల్గొన్నారు. రాష్ట్ర దేవాదాయ శాఖా మంత్రి ఆనం రాంనారాయణ రెడ్డి ప్రాతినిధ్యం వహిస్తున్న ఆత్మకూరు పర్యటనలో భాగంగా సహచర మంత్రులు నారాయణ, ఎన్.ఎం.డి ఫరూక్, సిబితా, ఎంపి వేంరెడ్డి ప్రభాకర్ రెడ్డితో కలిసి వివిధ కార్యక్రమాలలో పాల్గొనడం జరిగింది. ఆత్మకూరు టిడ్కో హౌసింగ్ కాలనీలో రూ.20లక్షల వ్యయంతో దేవాదాయశాఖ ఆధ్వర్యంలో తలపెట్టిన సీతారాములస్వామి దేవాలయ నిర్మాణానికి సహచర మంత్రులతో కలిసి భూమిపూజ, శిలాపలక ఆవిష్కరణలో మంత్రి బి.సి పాల్గొన్నారు. అక్కడి ప్రజలు డప్పు వాయిద్యాలు, కోలాటాలు నృత్యాల నడుమ, ప్రజా ప్రతినిధులకు స్వాగతం పలికారు.



పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్న మంత్రులు

## ఎటువంటి ఆటంకాలు లేకుండా హజ్ యాత్ర చేయాలి




హజ్ కమిటీ ఆఫ్ ఇండియా సమావేశంలో పాల్గొన్న ఫయాజ్

**నంద్యాల కల్చరల్, మేజర్‌న్యూస్ :** 2025 సంవత్సరానికి హజ్ కమిటీ ఆఫ్ ఇండియా ద్వారా హజ్ యాత్రకు ఎంపికైన ముస్లిం సోదరులు ఎటువంటి ఆటంకాలు లేకుండా హజ్ యాత్ర పూర్తి చేయాలని రాష్ట్ర టీడీపీ యువ నాయకులు ఫయాజ్ అన్నారు. నేషనల్ పిజి కళాశాల నంద్యాలలో ఆదివారం నిర్వహించిన ఉమ్మడి కర్నూలు జిల్లా హజ్ యాత్రికుల ఒకరోజు శిక్షణలో ముఖ్య అతిథిగా ఆయన హాజరయ్యారు. ఈకార్యక్రమంలో నంద్యాల జిల్లా హజ్ సేవా సమితి అధ్యక్షులు డాక్టర్ యస్ ఇంతియాజ్ అహమ్మద్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈశిక్షణలో ఫయాజ్ మాట్లాడుతూ మంత్రి ఎన్ఎండి ఫరూక్ ఆదేశాల మేరకు ఈ పవిత్ర కార్యక్రమానికి హాజరు కావడం జరిగిందన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు హజ్ యాత్రకు వెళ్లాలన్నారు. సౌకర్యాలు, రాయితీలు కల్పించినట్లు చెప్పారు. ఈకార్యక్రమానికి నంద్యాల, కర్నూలు జిల్లాలో వివిధ ప్రాంతాల నుంచి విచ్చేసిన 250మంది హజ్ యాత్రకు ప్రభుత్వం ద్వారా ఎంపికైన వారు హాజరు కావడం జరిగింది. రాష్ట్ర హజ్ కమిటీ ఈఓ గౌస్‌పీర్ మాట్లాడుత మన రాష్ట్రం నుంచి హజ్ యాత్రను పూర్తి చేసుకోవాలని అన్నారు. మౌలానా అబుల్ మజీద్ హజ్ యాత్రకు వెళ్లే వారు యాత్ర ప్రారంభం నుంచి పూర్తి అయ్యే వరకు పాటించాల్సిన నియమ నిబంధనలు, చేయాల్సిన వివిధ రకాల ప్రార్థనల గురించి సమూలంగా వివరించారు. గత 20 సంవత్సరాల నుంచి హజ్ యాత్రికులకు సేవ అందిస్తున్నట్లు తెలిపారు. ఈకార్యక్రమంలో నేషనల్ విద్యా సంస్థల జాయింట్ సెక్రటరీ రఫీక్ అహమ్మద్, తెలుగుదేశం పార్టీ నంద్యాల పట్టణ అధ్యక్షులు మనియార్ ఖలీల్, డిప్యూటీ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ స్కూల్స్ హస్మద్దీన్, అబ్దుల్ హాదీ, మహబూబ్‌బాషా తదితరులు పాల్గొన్నారు

## హరివరంలో నిత్య పెళ్లికొడుకు.. సుంకన్న

### - భార్య ఫిర్యాదుపై కేసు నమోదు

**ఉయ్యాలవాడ, మేజర్‌న్యూస్ :** మండలంలోని హరివరం గ్రామంలో ఇల్లూరి సుబ్బరాయుడు, నాగమ్మల పెద్దకుమారుడు సుంకన్న. పెళ్లి తరువాత పెళ్లి చేసుకుంటూ నిత్య పెళ్లికొడుకుగా మారాడు. వివరాల్లోకి వెళ్లితే డిప్లమో పూర్తి చేసి యురేనియమ్ కార్పోరేషన్ ఆఫ్ ఇండియా తుమ్మలపల్లిలో ఫోర్మెన్ ఉద్యోగంలో చేరాడు. ఇదే గ్రామానికి చెందిన, దగ్గరి బంధువులు అయిన మద్దూరి ప్రతాప్ సునీల్, కుమారి దంపతుల మూడవ కుమార్తెతో సాంప్రదాయ బద్ధంగా పెళ్లి చేసుకుని ఇద్దరు కుమార్తెలు జన్మించిన తరువాత కుటుంబాన్ని నిర్లక్ష్యం చేశాడు. ఉద్యోగంలో చెడు వ్యసనాలకు అలవాటు పడి, బెట్టింగులకు పాల్పడుతూ రూ.లక్షలు అప్పులు చేశాడు. అప్పుల భయంతో ఉద్యోగంతో పాటు భార్య ప్రియాంక, ఇద్దరు పిల్లలను హరివరంలో వదిలేసి ముంబైకి వెళ్లిపోయాడు. అక్కడ



రెండవ పెళ్లి ఫోటో (ఫైల్)

మరో ఉద్యోగం చేస్తూ సహ ఉద్యోగిని రెండవ పెళ్లి చేసుకుని ఫోటోలను సోషల్ మీడియాలో పంపాడు. హరివరంలో ఈ సంగతి అప్పటికే సుంకన్న తల్లిదండ్రులకు తెలుసు. దీంతో ప్రియాంకను, పిల్లలను వదిలించుకోవాలని ఆమె అత్తమామలు సుబ్బరాయుడు, నాగమ్మ, మరిది శ్రీనివాసులు వారి అవ్వ కమలమ్మలు కలిసి నిత్యం వేధింపులకు గురిచేసేవారు. జనవరి 21న పిల్లలను, ప్రియాంకను కాల్చి చంపాలని అత్తమామలు మరిదితో పాటు




పోలీసులకు ఫిర్యాదు ప్రియాంక

అందరు కుట్ర చేశారు. ఆ కుట్ర విఫలం కావడంతో ప్రియాంక అప్రమత్తమై పోలీసుల సహకారంతో జనవరి 22న ఉయ్యాలవాడలో లిఖిత పూర్వకంగా ఫిర్యాదు చేసింది. బాధితురాలు, ఇద్దరు పిల్లలకు న్యాయం జరిగేలా చూడాలని మాజీ సైనికుడు, బిటిఎఫ్ వ్యవస్థాపకులు సతీష్ కుమార్ పోలీసులకు విజ్ఞప్తి చేశారు. ఈ విషయంపై కాలయాపన చేయకుండా నిత్య పెళ్లికొడుకుగా మారిన సుంకన్నను చర్యలు తీసుకోవాలని ప్రియాంక తరపున సతీష్ కుమార్ పోలీసులకు విజ్ఞప్తి చేశారు.

## జిల్లా కాంగ్రెస్ కెకెసి ఛైర్మెన్‌గా షేక్ యజాస్ అహ్మద్ నియామకం

**కర్నూలు క్రైం,మేజర్ న్యూస్ :** జిల్లా కాంగ్రెస్ అసంఘటిత మరియు ఉద్యోగుల (అనార్గనైజ్డ్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ కాంగ్రెస్) చైర్మన్‌గా షేక్ యజాస్ అహ్మద్ ఎన్నికయ్యారు. జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు, కోడుమూరు మాజీ ఎమ్మెల్యే,టిటిడి బోర్డు మాజీ సభ్యులు పి మురళీకృష్ణ సూచన మేరకు రాష్ట్ర కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిలారెడ్డి ఆదేశాల మేరకు రాష్ట్ర కాంగ్రెస్ కెకెసి చైర్మన్ కైపు వెంకటకృష్ణారెడ్డి యజాస్ అహ్మద్‌ను జిల్లా కెకెసి చైర్మన్‌గా



నియమించడం జరిగింది. అనంతరం యజాస్ అహ్మద్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ నామీద నమ్మకంతో ఈ పదవి ఇచ్చినందుకు రాష్ట్ర కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిలా రెడ్డి,రాష్ట్ర కెకెసి చైర్మన్ కైపు వెంకటకృష్ణారెడ్డి,డిసిసి అధ్యక్షులు పి మురళీకృష్ణలకు కృతజ్ఞతలు తెలియజేశారు. జిల్లాలో కాంగ్రెస్ పార్టీ బలోపేతం కొరకు కృషి చేస్తానన్నారు.

# వీక్లీ రౌండప్

## అంతర్జాతీయం

**నవంబరు 25- డిసెంబరు 1**

- అమెరికా డాలర్ స్థానాన్ని భర్తీ చేయడం కోసం బ్రిక్స్ దేశాలు కొత్త కరెన్సీ సృష్టించేందుకు ప్రయత్నించినా లేదా ఇతర కరెన్సీకి మద్దతు తెలిపినా వంద శాతం సుంకాలు ఎదుర్కోవాల్సి వస్తుందని యూఎస్ తదుపరి అధ్యక్షుడు ట్రంప్ హెచ్చరించారు.
- ఇండియన్ - బ్రిటిష్ బాలుడు క్రిష్ అరోరా (10) మేధాశక్తిలో రికార్డు సృష్టించాడు. ఐక్యూ స్కోర్ 162 సాధించి, ఆల్బర్ట్ ఐన్‌స్టీన్, స్టీఫెన్ హాకింగ్‌లను అధిగమించాడు,
- అమెరికా దర్యాప్తు సంస్థ ఫెడరల్ బ్యూరో ఆఫ్ ఇన్విస్టిగేషన్ (ఎఫ్‌బీఐ) డైరెక్టర్‌గా భారత సంతతి వ్యక్తి కశ్యప్ పటేల్‌ను అమెరికా కొత్త అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ నామినేట్ చేశారు.
- 16 సంవత్సరాల లోపు పిల్లలు సోషల్ మీడియా వినియోగించకుండా నిషేధిస్తూ ఆస్ట్రేలియా నూతన చట్టం చేసింది.
- చైనా ప్రపంచంలోనే మొదటిసారిగా సివేయ్ జాయోజింగ్-2 03, జాయోజింగ్-2 04 అనే రెండు సెల్ఫ్ డ్రైవ్ ఉపగ్రహాలను రోదసిలోకి పంపించింది.
- ఇజ్రాయెల్ - హెజ్బొల్లా మధ్య కుదిరిన ఒప్పందంతో యుద్ధం ముగిసింది.
- అమెరికాలో నేషనల్ ఇన్‌స్టిట్యూట్స్ ఆఫ్ హెల్త్‌కు డైరెక్టర్‌గా ఇండియన్-అమెరికన్ డాక్టర్ జై భట్టాచార్యను కొత్త అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఎంపిక చేశారు.
- రష్యా 2025 బడ్జెట్‌లో రక్షణ రంగానికి 13.5 ట్రిలియన్ రుబెల్స్ కేటాయించింది. ఇది భారత కరెన్సీలో రూ.10.66 లక్షల కోట్లకు సమానం.
- సిరియాలో తిరుగుబాటుదారులపై రష్యా వైమానిక దాడులలో హయాత్ తహ్‌రీర్ అల్- షమ్ సంస్థ ముఖ్య నాయకులు అహ్మద్ హుస్సేన్ అల్ షరా సహా 300 మంది తిరుగుబాటుదారులు మృతి చెందారు.
- గాజాలో యుద్ధ నేరాలకు సంబంధించి అంతర్జాతీయ నేర న్యాయస్థానం(ఐసీసీ) తనకు అరెస్టు వారెంట్ జారీ చేయడాన్ని ఇజ్రాయెల్ ప్రధాని నెతన్యాహు తీవ్రంగా ఖండించారు
- ఉక్రెయిన్-రష్యా యుద్ధంతో మూడో ప్రపంచ యుద్ధం మొదలైందని ఉక్రెయిన్ మాజీ సైన్యాధిపతి వాలెరీ జలుఝ్నీ పేర్కొన్నారు.

## రాష్ట్రీయం

**నవంబరు 25- డిసెంబరు 1**

- అణ్వాయుధ సామర్థ్యం గల జలాంతర్గామి ఐఎన్ఎస్ అరిఘాత్ నుంచి జలాంతర్గామి నుంచి ప్రయోగించే అణ్వాయుధ సామర్థ్యం గల ఖండాంతర క్షిపణిని భారత్ విశాఖపట్నం నుంచి పరీక్షించింది. ఇది 3,500 కి.మీ. పరిధిలోని లక్ష్యాన్ని ఛేదించగలదు.
- తిరుమల క్షేత్ర తరహాలోనే శ్రీశైల మహా క్షేత్రం అభివృద్ధికి సమగ్ర వివరాలతో మాస్టర్ ప్లాన్ సిద్ధం చేస్తు ప్రణాళిక రూపొందిస్తున్నారు.
- ఏపీలో మూడు రాజ్యసభ్య సీట్లకు కేంద్ర ఎన్నికల సంఘం నోటిఫికేషన్ విడుదల చేసింది.
- తెలంగాణలో ఇప్పటివరకు నాలుగు విడతల్లో 25.35 లక్షల మంది రైతులకు రూ.20,616 కోట్లు రుణమాఫీ చేసినట్టు సీఎం రేవంత్‌రెడ్డి చెప్పారు.
- దేశంలో ఎయిడ్స్ రోగులు అత్యధికంగా ఉన్న రాష్ట్రాల జాబితాలో ఆంధ్ర ప్రదేశ్ రెండో స్థానంలో ఉంది. ఏపీలో 2023-24 నాటికి 2,22,338 మంది, తెలంగాణలో 1,03,933 మంది, హెచ్ఐవీ రోగులు 'నేషనల్ ఎయిడ్స్ అండ్ ఎస్‌టీడీ కంట్రోల్ ప్రోగ్రాం' కింద చికిత్స పొందుతున్నారు.

## జాతీయం

**నవంబరు 25- డిసెంబరు 1**

- ప్రముఖ శాస్త్రవేత్త డాక్టర్ జైతీర్థ ఆర్ జోషి బ్రహ్మోస్ డైరెక్టర్ జనరల్‌గా నియమితులయ్యారు.
- ఉత్తరప్రదేశ్ సంభల్‌లోని మొఘల్ కాలం నాటి షాహీ జామా మసీదు రక్షిత వారసత్వ కట్టడమని ఆర్కియాలజికల్ సర్వే ఆఫ్ ఇండియా (ఏఎస్ఐ) తెలిపింది.
- 'ఫెంగల్' తుఫాను ప్రభావంతో తమిళనాడు, పుదుచ్చేరిలో భారీ వర్షాలు కురిశాయి. చెన్నై నగరంలో కుండపోత వర్షం పడింది.
- గగనయాత్రికులు శుభాన్షు శుక్లా, బాలకృష్ణ నాయర్‌ల. నాసాలో ప్రాథమిక శిక్షణ పూర్తి చేసుకున్నట్లు ఇస్రో తెలిపింది.
- తమిళనాడులోని రామేశ్వరంలో నిర్మించిన కొత్త పంబన్ వంతెనను భారత్‌లో తొలి వెర్టికల్ లిఫ్ట్ రైల్వే సముద్ర వంతెన అని, ఇది ఆధునిక ఇంజినీరింగ్ అద్భుతమని రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్ అభివర్ణించారు.
- ఆస్తిపై హక్కు ఇప్పుడు మానవ హక్కుల పరిధిలోకి వస్తుందని జమ్ము కశ్మీర్, లధక్ హైకోర్టు స్పష్టం చేసింది.








- భారత రాజ్యాంగం 75వ వార్షికోత్స వాన్ని నిర్వహిస్తు న్నారు. రాజ్యాంగ దినోత్సవం సందర్భం నేపథ్యంలో ఉభయ సభలను ఉద్దేశించి రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ప్రసంగించారు.
- జార్కండ్ 14వ ముఖ్యమంత్రిగా జేఎంఎం నేత హేమంత్ సొరేన్ ప్రమాణ స్వీకారం చేశారు. ఆయన చేత గవర్నర్ సంతోష్ కుమార్ గంగ్వార్ ప్రమాణం చేయించారు.
- నిజమైన విశ్వాసం లేకుండా కేవలం రిజర్వేషన్ల ప్రయోజనాలు పొందేందుకు మతం మారడం రాజ్యాంగాన్ని మోసగించడమేనని సుప్రీంకోర్టు పేర్కొన్నది.
- రాజస్థాన్‌లోని అజ్మీరులో ఉన్న సూఫీ సెయింట్ మొయినుద్దీన్ ఛిస్తీ దర్గా కింద శివాలయం ఉందని అజ్మీరు కోర్టులో ఓ పిటిషన్ దాఖలైంది.
- విద్యార్థుల్లో మానసిక ఒత్తిడిని తగ్గించేందుకు 'హ్యాపీ క్యాంపస్' పేరుతో ఆర్ట్ ఆఫ్ లివింగ్ సంస్థ కొత్త కార్యక్రమాన్ని చేపట్టనుంది.
- అంతరిక్షంలో కృత్రిమ మేధ(ఏఐ) ఆధారిత ల్యాబ్‌ను ఏర్పాటు చేయబోతున్నట్టు హైదరాబాద్‌కు చెందిన స్టార్టప్ కంపెనీ ప్రకటించింది.
- బ్రహ్మోస్ ఏరోస్పేస్ కొత్త సీఈఓగా ప్రముఖ క్షిపణి రంగ శాస్త్రవేత్త డాక్టర్ జైతీర్థ్ రాఘవేంద్ర జోషి నియమితులయ్యారు
- హిందువులపై జరిగిన అకృత్యాలను నిరసించిన ఇస్కాన్‌కు చెందిన చిన్మయ్ కృష్ణ దాస్ ప్రభును బంగ్లాదేశ్ ప్రభుత్వం అరెస్ట్ చేయటం పై భారత్ ఆందోళన వ్యక్తం చేసింది.
- దేశంలో అత్యధిక హెచ్ఐవీ రోగుల జాబితాలో మహారాష్ట్ర అగ్రస్థానంలో నిలుస్తోంది. మహారాష్ట్రంలో మొత్తం 2,39,797 మంది హెచ్ఐవీ రోగులున్నారు.
- కర్ణాటకలోని విజయపురకు చెందిన సమైరా హుల్లూరు అనే యువతి 18 ఏళ్ల వయసుకే పైలట్ అయ్యారు.
- ప్రయాగరాజ్‌లోని గంగానది ఒడ్డున ఉన్న రసూలాబాద్ ఘాట్ పేరును చంద్రశేఖర్ ఆజాద్ ఘాట్‌గా మారుస్తూ ఉత్తరప్రదేశ్ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది.

# విద్య, ఉద్యోగ సమాచారం



**ఈనెల 9 నుంచి టీజీపీఎస్సీ గ్రూప్ 2 హాల్‌టికెట్లు!**

తెలంగాణలో గ్రూప్ 2 పరీక్షలు డిసెంబర్ 15, 16 తేదీల్లో జరగనున్నాయి. ఇందుకు సంబంధించిన హాల్ టికెట్లు డిసెంబర్ 9వ తేదీ నుంచి అందుబాటులోకి రానున్నాయి. టీజీపీఎస్సీ అధికారిక వెబ్‌సైట్ https://www.tspsc.gov.in నుంచి వీటిని డౌన్లోడ్ చేసుకోవాలని, హాల్‌టికెట్లు డౌన్‌లోడ్ సమయంలో ఏవైనా సాంకేతిక ఇబ్బందులు తలెత్తితే 040-23542185 లేదా 040-23542187 నంబర్లు సంప్రదించాలి. లేదా Helpdesk@tspsc.gov.in ఈ-మెయిల్ ద్వారా సందేశాలు పంపవచ్చు.

గ్రూప్-2లో మొత్తం నాలుగు పేపర్లు ఉంటాయి. పేపర్-1 డిసెంబరు 15వ తేదీ ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు నిర్వహిస్తారు. అదే రోజు మధ్యాహ్నం 3 గంటల నుంచి సాయంత్రం 5.30 గంటల వరకు పేపర్-2 ఉంటుంది. డిసెంబర్ 16వ తేదీన పేపర్ 3, 4 పరీక్షలు నిర్వహిస్తారు. గ్రూప్-2 ప్రతి పేపరులో 150 ప్రశ్నలు 150 మార్కులకు నిర్వహిస్తారు.

**తెలంగాణ గ్రూప్ 2 వాయిదాకు నిరుద్యోగులు డిమాండ్**

డిసెంబర్ 15, 16 తేదీల్లో గ్రూప్ 2 పరీక్షలు నిర్వహించనున్నారు. ఆర్ఆర్‌బీ పరీక్ష కూడా ఈ తేదీలో ఉంది. మొత్తం 7,951 జూనియర్ ఇంజినీరింగ్(జేఈ) పోస్టుల భర్తీ కోసం రైల్వేశాఖ ఈ పరీక్ష నిర్వహిస్తుంది. బీటెక్, డిగ్రీ అర్హతలున్న వారు ఈ పోస్టులకు పోటీ పడుతున్నారు. గ్రూప్-2, ఆర్ఆర్‌బీ రెండు పరీక్షలు రాసే వారు రాష్ట్రంలో 20 వేల మందికిపైగా ఉన్నట్టు అంచనా. ఒకే రోజు రెండు పరీక్షలు ఉన్నందున ఏ పరీక్ష రాయాలో తెలియక అభ్యర్థులు ఆందోళన చెందుతున్నారు. దాంతో గ్రూప్ 2 వాయిదా వేయాలంటూ రాష్ట్ర వ్యాప్తంగా నిరుద్యోగులు డిమాండ్ చేస్తున్నారు. దీనిపై టిజీపీఎస్సీ



గానీ ప్రభుత్వంగానీ స్పందించక పోవటంతో నిరుద్యోగులు హైకోర్టును ఆశ్రయించాలని నిర్ణయించారు.

**ఎస్ఎస్‌సీ స్టెనోగ్రాఫర్ ఎగ్జామ్ డిసెంబర్ 10, 11 తేదీల్లో**

దేశవ్యాప్తంగా వివిధ మంత్రిత్వ శాఖల్లో ఖాళీగా ఉన్న స్టెనోగ్రాఫర్ గ్రేడ్ సి (గ్రూప్ బి, నాన్ గెజిటెడ్), స్టెనోగ్రాఫర్ గ్రేడ్ డి (గ్రూప్ సి) పోస్టుల భర్తీకి సంబంధించి స్టాఫ్ సెలక్షన్ కమిషన్ గత జులై నెలలో ప్రకటన జారీ చేసింది. ఈ నోటిఫికేషన్ కింద కేంద్ర ప్రభుత్వ శాఖల్లో మొత్తం 2,006 కొలువులను భర్తీ చేయనున్నారు. తాజాగా నియామక రాత పరీక్షకు సంబంధించిన సిటీ ఇంటిమేషన్ స్లిప్పులను కమిషన్ విడుదల చేసింది. ఇందులో పరీక్ష కేంద్రం, పరీక్ష తేదీ వివరాలు ఉంటాయి.

ఈ పోస్టులకు దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులు ఎస్-ఎస్‌సీ అధికారిక వెబ్‌సైట్‌లో రిజిస్ట్రేషన్ నంబర్, పాస్‌వర్డ్ వివరాలు నమోదు చేసి సిటీ ఇంటిమేషన్ స్లిప్పులను డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. డిసెంబర్ 5న పరీక్షకు సంబంధించిన అడ్మిట్‌కార్డులు విడుదల కానున్నాయి. డిసెంబర్ 10, 11 తేదీల్లో దేశ వ్యాప్తంగా పరీక్షలు నిర్వహిస్తారు. కంప్యూటర్ బేస్డ్ టెస్ట్, స్టెనోగ్రఫీలో స్కిల్ టెస్ట్ ఆధారంగా అభ్యర్థుల తుది ఎంపిక ఉంటుంది.

**పీజీ మెడికల్ తరగతులు డిసెంబరు 20 నుంచి....**

ఎన్టీఆర్ ఆరోగ్య విశ్వవిద్యాలయం పరిధిలోని 2024-25 విద్యా సంవత్సరానికి సంబంధించి రాష్ట్రంలోని ప్రభుత్వ, ప్రైవేటు వైద్య కళాశాలల్లోఎండీ, ఎంఎస్ పీజీ మెడికల్ నాన్ సర్వీస్ కేటగిరీ సీట్లకు నిర్వహించిన మొదటి విడత కౌన్సెలింగ్ పూర్తైంది. మొత్తం 1722 సీట్లు తొలి విడత కౌన్సెలింగ్‌లో భర్తీ అయ్యాయి. సీట్లు పొందిన విద్యార్థులు ఆయా మెడికల్ కాలేజీల్లో డిసెంబరు 4వ తేదీ మధ్యాహ్నం 3 గంటల్లోగా చేరాల్సి ఉంటుంది. ఫస్ట్ ఇయర్ పీజీ మెడికల్ తరగతులు డిసెంబరు 20వ తేదీ నుంచి ప్రారంభమవుతాయి. సర్వీస్, యాజమాన్య సీట్ల ప్రవేశాల వివరాలు వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంచారు.

**ఏఈ పోస్టుల ధ్రువ పత్రాల పరిశీలన...**

తెలంగాణ ప్రభుత్వ ఇంజినీరింగ్ విభాగాల్లో అసిస్టెంట్ ఇంజినీరు, టెక్నికల్ అధికారుల పోస్టుల భర్తీకి సంబంధించిన రెండో విడత మెరిట్ జాబితాలో ఎంపికైన అభ్యర్థులకు నవంబర్ 28న ధ్రువీకరణ పత్రాల పరిశీలన నిర్వహించారు. త్వరలో తుది ఫలితాలు ప్రకటిస్తారు. మరిన్ని వివరాల కోసం టీజీపీఎస్సీ వెబ్‌సైట్ సందర్శించవచ్చు.

**దేవాదాయశాఖ అసిస్టెంట్ కమిషనర్ పరీక్ష ఫలితాలు ...**

ఆంధ్రప్రదేశ్ దేవాదాయశాఖ అసిస్టెంట్ కమిషనర్ ఉద్యోగ నియామక పరీక్ష ఫలితాలను ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్(ఏపీపీఎస్సీ) విడుదల చేసింది. ఎంపికైన అభ్యర్థుల జాబితాను ఏపీపీఎస్సీ వెబ్‌సైట్‌లో నుంచి డౌన్‌లోడ్ చేసుకోవచ్చు.

**జేఈఈ అడ్వాన్స్డ్ పరీక్షల షెడ్యూల్ ...**

దేశవ్యాప్తంగా ఐఐటీలు, నిట్‌లు, ట్రిపుల్ ఐటీ వంటి ప్రతిష్ఠాత్మక ఇంజినీరింగ్ కాలేజీల్లో బీఈ/ బీటెక్ కోర్సుల్లో అడ్మిషన్ల కోసం నిర్వహించే జేఈఈ అడ్వాన్స్డ్ పరీక్ష 2025 మే 18వ తేదీన రెండు సెషన్లలో నిర్వహిస్తారు. మే 18వ తేదీన ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకూ మొదటి పేపర్, మధ్యాహ్నం 2.30 గంటల నుంచి 5.30 గంటల వరకు రెండో పేపర్ పరీక్ష నిర్వహిస్తారు. కంప్యూటర్ బేస్డ్ టెస్ట్ (సీబీటీ) మోడ్‌లో పరీక్ష జరుగుతుంది. టైమ్ టేబుల్ ఇతర వివరాలకు https://jeeadv.ac.in వెబ్‌సైట్ చూడండి.

సూర్య



## సర్వాయిపల్లె పొలాల్లో అహోబిలేశ్వరులకు

# నవకలశ తిరుమంజన







**ఆళ్లగడ్డ, మేజర్ న్యూస్ :** శ్రీ అహోబిల లక్ష్మీ నరసింహ స్వామి పారువేట ఉత్సవం సందర్భంగా సర్వాయి పల్లె గ్రామ ఊరి పొలాలలో స్వామివారికి విశేష నవ కలశ తిరుమంజనం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం లో అహోబిలం దేవస్థానం ప్రధాన అర్చకులు కిడాంబి వేణుగోపాల చా ర్యులు, మనీయర్ సౌమ్య నారాయణన్ పాల్గొన్నారు. ఉత్సవ మూర్తులైన శ్రీ జ్వాల నరసింహ స్వామి, ప్రహ్లాద వరద స్వాములకు కోనేటి జలాలతో నవ కలశ తిరుమంజన సేవ జరిగింది. ఈ అభిషేక కార్యక్రమానికి ఉయ్యాలవాడ, లింగం దిన్నె , కొండుపల్లె, ఇంజెదు,బోడెమ్మ నూరు, ఆళ్లగడ్డ తదితర ప్రాంతాల నుండి భక్తులు తరలివచ్చారు. పారువేట ప్రారంభమైన నాటి నుండి 150 సంవత్సరాల నుండి ఈ కార్యక్రమం కొనసాగుతోంది. కనుమ నాడు ప్రారంభమైన నాటి నుండి స్వామి పల్లకి ఊరూరూ తిరుగుతూ అలసిన స్వామి వారికి ఉయ్యాలవాడ మండలంలోని సర్వాయిపల్లె గ్రామ శివార్ల లోని పొలాల్లో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన కోనేరు లో ఉన్న జలాలతో అభిషేకం జరిగింది. అనంతరం స్వామి వారిని ప్రత్యేకంగా పట్టు వస్త్రాలతో, పూలమాలతో అలంకరించి ప్రధాన అర్చకులు వేణుగోపాల చార్యులు పూజలు నిర్వహించారు.

**1200 మందికి అన్నదానం :** సర్వాయిపల్లెలో జరిగిన నవ కలశ తిరుమంజన సేవ కార్యక్రమానికి హాజరైన భక్తులకు శ్రీ రంగారావు గోష్టి వారి సహాయ సహకారములతో అహోబిల నృసింహదాసులైన భక్తులకు 1200 మందికి అన్న ప్రసాద వితరణ కావించారు. ఈ కార్యక్రమంలో రంగారావు గోష్టి సభ్యులు ఆళ్లగడ్డ ఏడి శ్రీ రవికాంత్ చౌదరి, ఉప్పల ప్రసాద్, మరియు ఎలక్ట్రికల్ సిబ్బంది పాల్గొన్నారు.

---

## యోగ సాధన చేస్తే సంపూర్ణ ఆరోగ్యం సిద్ధిస్తుంది

- అట్టహాసంగా ప్రారంభమైన 1వ రాష్ట్ర స్థాయి యోగా ప్రీమియర్ లీగ్
- జిల్లా విద్యా శాఖ అధికారి శామ్యూల్ పాల్,రాష్ట్ర యోగ సంఘం చైర్మన్ లక్ష్మీకాంత్‌రెడ్డి



**కర్నూలు స్పోర్ట్స్,మేజర్ న్యూస్ :** ప్రతి విద్యార్థి క్రమం తప్పకుండ యోగ సాధన చేస్తే సంపూర్ణ ఆరోగ్యం సిద్ధిస్తుందని జిల్లా విద్యా శాఖ అధికారి శామ్యూల్ పాల్,రాష్ట్ర యోగ సంఘం చైర్మన్ లక్ష్మీకాంత్‌రెడ్డిలు అన్నారు. ఆదివారం యోగ స్పోర్ట్స్ అసోసియేషన్ ఆంధ్రప్రదేశ్ ఆధ్వర్యంలో పెద్దపాడులోని వేదాన్ష్ పాఠశాల నందు 1వ రాష్ట్ర స్థాయి యోగ ప్రీమియర్ లీగ్ పోటీలు అట్టహాసంగా ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా జిల్లా విద్యా శాఖ అధికారి శామ్యూల్ పాల్ మాట్లాడుతూ విద్యార్థుల్లో మానసిక ఒత్తిడిని తగ్గించేందుకు ప్రతి ప్రభుత్వ పాఠశాలలో యోగా సాధన కోసం ప్రత్యేకంగా తరగతులను త్వరలో ఏర్పాటు చేస్తామన్నారు. ప్రధాని మోడీ ప్రత్యేక చొరవతో ప్రపంచ వ్యాప్తంగా యోగా డే కార్యక్రమాలను నిర్వహిస్తూ ప్రపంచానికి ఆరోగ్య సంపదను అందిస్తున్నామన్నారు. అనంతరం రాష్ట్ర యోగ సంఘం చైర్మన్ లక్ష్మీకాంత్‌రెడ్డి మాట్లాడుతూ జిల్లాలో గత 13సం॥ల నుంచి యోగ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్నామన్నారు. ఈ నెల 13నుంచి 16వరకు కేరళలో జరగబోయే 49వ జాతీయ స్థాయి పోటీల్లో ఆంధ్రప్రదేశ్ క్రీడాకారులు పాల్గొని విజేతలుగా నిలవాలని ఆకాంక్షించారు. కల్లూరు ఎంఈఓ శ్రీనివాసులు మాట్లాడుతూ తల్లిదండ్రులు తమ పిల్లలను యోగా సాధన వైపు ప్రోత్సహించడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర యోగ సంఘం ప్రధాన కార్యదర్శి అవినాష్ శెట్టి,వేదాన్ష్ పాఠశాల కరస్పాండెంట్ పరమేష్, అనంతపూర్ జిల్లా యోగ సంఘం అధ్యక్షులు మనోహర్‌రెడ్డి,జాతీయ యోగ సంఘం టెక్నికల్ అఫీషియల్స్ డాక్టర్ ముంతాజ్ బేగం,విజయ్‌కుమార్,ఈశ్వర్‌నా యుడు, జిల్లా సంఘం ప్రతినిధులు ఫయాజ్,పద్మలత,పోటీల నిర్వాహక అధ్యక్షుడు విద్యాసాగర్,వివిధ జిల్లాల నుంచి 200మంది క్రీడాకారులు పాల్గొన్నారు.

## స్మశాన వాటిక కోసం రెండు వర్గాల మధ్య ఉద్రిక్తత

- దహన సంస్కారాలు అడ్డుకున్న ఒక వర్గం
- ఇరువర్గాలను చెదరకొట్టిన పోలీసులు





**మంత్రాలయం రూరల్, మేజర్ న్యూస్:** మంత్రాలయం మండల పరిధిలోని చట్నేపల్లి గ్రామంలో స్మశాన వాటిక కోసం రెండు వర్గాల మధ్య ఉద్రిక్తత ఆదివారం చోటు చేసుకొంది. వివరాలు ఇలా ఉన్నాయి. చట్నేపల్లి గ్రామానికి చెందిన బుడ్డన్న(42) శనివారం రాత్రి మృతి చెందాడు. దహన సంస్కారాల కోసం గుంత తవ్వడానికి మృతి చెందిన వర్గం స్మశాన వాటికకు చేరుకోగా, మరోవర్గం ఇక్కడ దహన సంస్కారాలు చేయడానికి వీల్లేదని చెప్పడంతో ఇరువర్గాల మధ్య ఉద్రిక్తత వాతావరణం చోటు చేసుకొంది. సమాచారం అందుకున్న ఎస్.ఐ శివాంజల్ తన సిబ్బందితో సంఘటన స్థలానికి చేరుకొని ఇరువర్గాలను తన సిబ్బందితో చెదరకొట్టారు. ఇరువర్గాలకు సర్దిచెప్పారు. అనంతరం దహన సంస్కారాలు నిర్వహించారు. ఇదే స్మశాన వాటిక కోసం గత నాలుగు రోజుల క్రితం దళితులు, బీసీల మధ్య ఘర్షణ చోటు చేసుకొంది. బీసీలు 50మంది, దళితులు 32మందిపై పోలీసులు కేసు నమోదు చేశారు. స్మశాన వాటిక సమస్యను ఉన్నతాధికారులు స్పందించి పరిష్కరించాలని కోరుతున్నారు.

## గిరిజనుల సమస్యలపై ఎమ్మెల్యేకు వినతి



ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డికి సమస్యలను తెలుపుతున్న గిరిజన ప్రజలు

**మహానంది, మేజర్‌న్యూస్ :** మహానంది గ్రామ సమీపంలోని చెంచులక్ష్మి గూడెం గిరిజనులు తమ సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డికి అందించారు. ఆదివారం గూడెం అధ్యక్షులు చలంచలం శ్రీను మాట్లాడుతూ నివాస స్థలాలకు అడుగడుగునా అభ్యంతరాలు ఎదుర్కొంటున్నామని తమ గూడెంలో నివాస స్థలాలు ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డిని కలిసి తమ సమస్యలను తెలియజేశామని అన్నారు. నిలువ నీడ లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని పలుమార్లు గ్రామ సభలు నిర్వహించినా, తీర్మానాలు చేసినా నివాస స్థలాలకు అనుమతులు, అభ్యంతరాలు తెలుపుతున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. పొలాల వద్ద గృహాలు ఉంటే తమ పొలాలను చూసుకుంటూ పంటలు పండించుకుంటూ జీవనం సాగిస్తామని వారు పేర్కొన్నారు. గ్రామాల్లో నివాస స్థలాలు ఉన్నా మాకు నిరుపయోగమేనని పొలాలకు కాయలు ఉండేందుకు రాత్రింబవళ్లు అక్కడ మరలా గుడిసెలు వేసుకోవాల్సిన పరిస్థితి ఏర్పడిందని వారి ఆవేదన తెలిపారు. అధికారులు, ప్రజా ప్రతినిధులు తమ సమస్యలను సానుకూలంగా పరిష్కరించి చెంచులక్ష్మి గూడెం వద్ద నివాస స్థలాలకు అనుమతులు ఇప్పించాలని వారు కోరుతున్నారు.

## విజిబుల్ పోలీసింగ్ పెంచడం..

### రోడ్డు ప్రమాదాలను తగ్గించడమే లక్ష్యం..!



**కర్నూలు క్రైం,మేజర్ న్యూస్ :** జిల్లాలో పోలీసులు విజిబుల్ పోలీసింగ్ పెంచి..రోడ్డు ప్రమాదాలను తగ్గించడమే లక్ష్యంగా..చర్యలు చేపట్టారని జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపి ఎస్ అన్నారు. ఆదివారం ఆయన మాట్లాడు తూ గత వారం రోజుల నుండి జిల్లాలో విజి బుల్ పోలీసింగ్‌లో భాగంగా డ్రంక్ అండ్ డ్రైవ్ కింద 316కేసులు,ఓపెన్ డ్రింకింగ్‌పై 659 కేసులు నమోదు చేసినట్లు తెలిపారు. విజిబుల్ పోలీసింగ్ పెంచి ప్రజల్లో భద్రత భావం పెంపొందించే విధంగా చర్యలు చేపట్టారన్నారు. రోడ్డు భద్రతా నిబంధన ఉల్లంఘనలపై పోలీసులు ప్రత్యేక దృష్టి సారించారన్నారు. రోడ్డు భద్రత నిబంధనలు ఉల్లంఘించిన వాహనచోదకులపై ఎం.వి ఈ-చలాన్ కేసులు మొత్తం 2,966నమోదు చేసి రూ.6,96,770లు జరిమానాలు నమోదు చేశారన్నారు. జిల్లాలో ఎక్కడైనా రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంటే వెంటనే డయల్ 100 లేదా డయల్ 112 లేదా సంబంధిత పోలీసులకు సమాచారం ఇవ్వాలని జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపిఎస్ జిల్లా ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

## శ్రీశైలం పోలీస్ స్టేషన్‌ను తనిఖీ చేసిన డీఎస్పీ



**శ్రీశైలం,మేజర్ న్యూస్:** శ్రీశైలం పోలీస్ స్టేషన్ ను ఆత్మకూర్ డీఎస్పీ రామాంజీ నాయక్ ఆదివారం తనిఖీ చేశారు. స్టేషన్లో రికార్డ్సు కేసుల వివరాలను తెలుసుకొని రికార్డ్ మెయింటెన్స్ పట్ల సంతృప్తి వ్యక్తం చేస్తూ సీఐ ప్రసాదరావు ను అభినందించారు. ఈ సందర్భంగా సిబ్బంది సమస్యలను ఆయన అడిగి తెలుసుకున్నారు.అనంతరం శివరాత్రి బ్రహ్మోత్సవాల సందర్భంగా బందోబస్తు ఏర్పాట్లు, ట్రాఫిక్ నియంత్రణ తదితర అంశాలను ఆయన పర్యవేక్షించారు.డీఎస్పీ వెంట సున్నిపెంట సీఐ చంద్రబాబు ఉన్నారు.